


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 243, పేజీలు - 08
బుధవారం, ఫిబ్రవరి 18, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

# జీవవిజ్ఞాన రాజధానిగా హైదరాబాద్

## - బయోఏషియా 2026 వేదికగా సీఎం రేవంత్ రెడ్డి పిలుపు






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన ప్రతిష్టాత్మక బయోఏషియా 2026 సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. 23 ఏళ్ల క్రితం కేవలం చార్మినార్, బిర్యానీకి మాత్రమే గుర్తింపు పొందిన హైదరాబాద్, నేడు ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా ఎదిగిందని ఆయన కొనియాడారు. గడిచిన రెండేళ్ల కాలంలోనే జీవవిజ్ఞాన రంగంలో రాష్ట్రానికి 73,000 కోట్ల రూపాయల పెట్టుబడులు రావడం తెలంగాణ పారిశ్రామిక శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. దావోస్ సదస్సు మాదిరిగానే బయోఏషియా కూడా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోందని, ఇది కేవలం ఆసియాకే పరిమితం కాకుండా బయో-వరల్డ్‌గా మారుతోందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

### - 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

రాష్ట్ర అభివృద్ధి కోసం రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఈ సందర్భంగా సీఎం వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే జీనోమ్ వ్యాలీ విస్తరణ,

2లో..

# మోదీతో ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ భేట

## - ఏఐ, రఫేల్ డీల్ ప్రధాన అజెండా



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో మంగళవారం భేటీ అయ్యారు. ముంబయిలోని లోక్‌భవన్‌లో మోదీ, మెక్రాన్‌లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడికి ప్రధాని సాదరంగా ఆహ్వానించారు. ఏఐ గ్లోబల్ సమ్మిట్ కోసం మెక్రాన్ సోమవారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో కృత్రిమ మేధలో సహకారం, రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంపై ప్రధానంగా మెక్రాన్ దృష్టి సారించారు. భారత్‌తో రక్షణ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించే దిశగా ఫ్రాన్స్ ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో గతవారం కేంద్ర రక్షణ శాఖ 114 రఫేల్ యుద్ధ విమానాలను ఫ్రాన్స్ నుంచి కోనుగోలు చేసే ఒప్పందానికి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ డీల్ మొత్తం విలువ రూ.3.60 లక్షల కోట్లు. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ మెక్రాన్ ఏఐ సమ్మిట్‌కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. "నా ప్రియ మిత్రుడు మెక్రాన్‌కు స్వాగతం పలకడానికి ముంబయి రావడం చాలా సంతోషంగా ఉంది. గతేడాది ఫ్రాన్స్‌లో జరిగిన ఏఐ యాక్షన్ కమిటీ సమ్మిట్‌కు ఆయన ఆహ్వానం మేరకు వెళ్లాను. ఆ సమయంలో, అక్కడ అతిపెద్ద ఓడరేవు, ఐరోపా ముఖ ద్వారం అయిన మార్సెయిల్‌ను సందర్శించాను, మొదటి ప్రపంచ యుద్ధంలో భారత సైనికులు ఐరోపాలో అడుగు పెట్టిన నగరం మార్సెయిల్. వారి ధైర్యసాహసాలను ఇప్పటికీ ఐరోపాలోని అనేక ప్రాంతాల్లో గుర్తుచేసుకుంటారు బ్రిటిష్ వారి నుంచి తప్పించుకోడానికి

2లో..

# మాది రాణీ రుద్రమ, సమ్మక్క-సారక్కల జాతి

- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు
- కేసీఆర్‌ది ఏ జాతి, జాతిపిత ఎలా అవుతారని ఇటీవల సీఎం రేవంత్ వ్యాఖ్య
- సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని ప్రశ్న




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి కొంతమంది విమర్శలు గుప్పిస్తున్నారని, ఆయన ఏ జాతికి జాతిపిత అని ఎద్దేవా చేస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది రాణీ రుద్రమ,

2లో..

# క్యాతనపల్లిలో హైటెన్షన్

- మంత్రి వివేక్ కారుపై దాడి
- బాల్క సుమన్‌పై హత్యాయత్నం కేసు?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ మంగళవారం ఉదయం ఉద్రిక్తంగా మారింది. మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకునే క్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య పోటాపోటీ నెలకొంది. ఈ క్రమంలో ఎన్నికను పర్యవేక్షించేందుకు, తమ అభ్యర్థికి మద్దతుగా మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ

2లో..

# అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటాం

- సాఫ్ట్ వేర్ సమస్య వల్ల అసెంబ్లీ సమావేశాలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి
- వైసీపీ వాళ్లు గుంతలు తవ్వే రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు
- సభకు రాకుండా జీతభత్యాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య




అమరావతి (ప్రశ్న న్యూస్) అసెంబ్లీకి రాకుండా కొందరు సభ్యులు జీతాలు తీసుకుంటున్నారని, వారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. చాలా దేశాల్లో రీ కాల్ విధానం ఉందని, తాను లక్నో లో చేసిన రీ కాల్ వ్యాఖ్యలు మళ్లీ గుర్తు చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఉదయం ఆలస్యంగా ప్రారంభం కావడానికి గల కారణాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు వివరించారు. సభ ఆలస్యానికి కారణం కోరం లేకపోవడం కాదని, కేవలం సాఫ్ట్‌వేర్, టెక్నికల్ సమస్యల వల్లే జాప్యం జరిగిందని క్లారిటీ ఇచ్చారు. సభ్యులు చాలా మంది సమయానికే వచ్చారని, అయితే వైసీపీ నేతలు ప్రతి చిన్న విషయాన్ని రాజకీయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో రాజకీయాలు ముఖాముఖిగా ఉండేవని, కానీ ఇప్పుడు వెనుక ఉండి గుంతలు తవ్వే సంస్కృతి పెరిగిందని అసహనం వ్యక్తం చేశారు.


### - ఆ ఎమ్మెల్యేల విషయంలో త్వరలోనే నిర్ణయం

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తోందని స్పీకర్ అన్నారు. సభ్యులు సభకు రావడమే కాకుండా, లోపల ఎన్ని గంటలు, ఎన్ని నిమిషాలు కూర్చున్నారో కూడా

2లో..

# ప్రాణదాతలుగా సేవలందించడం వల్లే వైద్యులకు అత్యున్నత గౌరవం

## - మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో మంత్రి లోకేశ్



అమరావతి (ప్రశ్న న్యూస్) సంపద లేదా హోదా వల్ల కాకుండా, జీవితానికి మరణానికి మధ్య నిలబడి ప్రాణదాతలుగా సేవలందించడం వల్లే వైద్యులకు సమాజంలో అత్యున్నత గౌరవం లభిస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. లాభాపేక్షతో కాకుండా మానవత్వంతో సేవలందించాలని, రోగుల నమ్మకాన్ని కూడా తమ విధి నిర్వహణలో భాగంగా మార్చుకోవాలని ఆయన యువ వైద్యులకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో జరిగిన స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ప్రతి ఆసుపత్రి ఆవరణలో ఆందోళన, భయం, బాధ ఉంటాయి. అత్యవసర వార్డులోకి వచ్చే రోగి మీ కళ్లలోకి ఎంతో

2లో..

# పొద్దున్నే ఫీల్డ్‌లో లేపోతే పోస్ట్ ఊస్టింగే

## - అధికారులపై రేవంత్ రెడ్డి ఆగ్రహం

- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలపై సీఎం రేవంత్ సమీక్ష
- కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశం
- అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం పురపాలక శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిపై సంబంధిత అధికారులతో కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఇటీవల విడిపోయిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)పై సమాలోచనలు జరిపారు. జీహెచ్ఎంసీని విభజించి 3 కొత్త కార్పొరేషన్లుగా ఏర్పాటు చేయడంపై అధికారులు లేవనెత్తిన పలు సమస్యలకు సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. అదే సమయంలో 3 కార్పొరేషన్లలో పారిశుద్ధ్యంపై అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టాలని పేర్కొన్నారు. త్వరలోనే తాను ప్రతీ జోన్‌లో స్వయంగా పర్యటిస్తానని ఆ సమయంలో రోడ్లు శుభ్రంగా లేకపోయినా, పారిశుద్ధ్య సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని స్పాట్‌లోనే

2లో..

# రాజకీయాల్లో ఉండాలా, వద్దా

- తొర్రూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ వశం కావడంపై కంటతడి
- అప్రజాస్వామికంగా మున్సిపాలిటీని కైవసం చేసుకున్నారని ఆరోపణ
- కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ఏం సమాధానం చెప్పాలన్న ఎర్రబెల్లి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలు మంగళవారం అత్యంత నాటకీయ పరిణామాల మధ్య ముగిశాయి. సుదీర్ఘ కాలం పాటు ఈ నియోజకవర్గంలో ఆధిపత్యం చలాయించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఈ ఫలితం కోలుకోలేని దెబ్బ తీసింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక కౌన్సిలర్ అనూహ్యంగా చివరి నిమిషంలో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడంతో సమీకరణాలన్నీ మారిపోయాయి. తన కేడర్‌ను కాపాడుకోవడానికి ఎర్రబెల్లి క్యాంపు స్థలాలను మారుస్తూ విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ, ఫలితం మాత్రం కాంగ్రెస్

2లో..

# ఐబొమ్మ రవికి బెయిల్ మంజూరు

## - షరతులు విధించిన హైకోర్టు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సినిమాలు పైరసీ చేసి వాటిని వెబ్‌సైట్‌లలో ఉంచుతున్న ఐబొమ్మ రవిని తెలంగాణ పోలీసులు వలవేసి అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే దాదాపు 100 రోజులుగా జైలులో ఉన్న ఐబొమ్మ రవికి ఎట్టకేలకు బెయిల్ వచ్చింది. ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు అయిన ఇమంది రవికి తాజాగా తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సినిమాలు పైరసీ చేసిన కేసులో నవంబర్ 16వ తేదీన ఇమంది రవిని పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. బెయిల్ మంజూరు సమయంలో హైకోర్టు ఇమంది

2లో..

# మదనపల్లె బాలిక హత్యపై తీవ్ర విచారం

## - బాలిక తల్లిదండ్రులను ఫోన్ లో పరామర్శించిన సీఎం చంద్రబాబు



అమరావతి (ప్రశ్న న్యూస్) అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఏడేళ్ల బాలిక దారుణ హత్యకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఆయన బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి పరామర్శించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే మదనపల్లెలో మూడు రోజుల క్రితం అదృశ్యమైన ఏడేళ్ల బాలిక, చివరకు శవమై తేలింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, బాలిక మృతదేహాన్ని ఎదురింట్లో గుర్తించారు.

2లో..

ప్రజాప్రశ్న



# జీవవిజ్ఞాన రాజధానిగా హైదరాబాద్

గ్రీన్ ఫార్మా సిటీ వేగవంతం మరియు ప్రపంచ స్థాయి పరిశోధనల కోసం వన్-బయో వంటి వినూత్న కార్యక్రమాలను ప్రారంభించామని తెలిపారు. కేవలం భారతదేశంతోనే కాకుండా, ప్రపంచంలోని అగ్రగామి పారిశ్రామిక క్లస్టర్లతో తెలంగాణ నేడు పోటీ పడుతోందని ఆయన గర్వంగా ప్రకటించారు.

**-గ్లోబల్ ఇన్వెస్టర్లకు ఆహ్వానం**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలు తమ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. మాలిక్యూల్స్ డిజైన్ నుండి ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల అభివృద్ధి వరకు అన్ని రకాల ఆవిష్కరణలకు హైదరాబాద్ సరైన సమాధానమని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టే ప్రతి సంస్థకు ప్రభుత్వం, శాస్త్రవేత్తలు , నైపుణ్యం కలిగిన యువత అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. సైన్స్, ఏఐ , బయోటెక్ రంగాలు కలిసి పనిచేసినప్పుడు అసాధారణ ఫలితాలు వస్తాయని, ఆ దిశగా అడుగులు వేయాలని పారిశ్రామిక వేత్తలను కోరారు.

**- విశ్వాసానికి చిరునామా తెలంగాణ**

తెలంగాణ అంటేనే వ్యాపారమని, పారిశ్రామికవేత్తలు కోరుకునే విశ్వసనీయమైన మరియు స్థిరమైన వాతావరణాన్ని తమ ప్రభుత్వం అందిస్తుందని సీఎం హామీ ఇచ్చారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు అన్ని రంగాల్లోనూ ఆవిష్కరణలే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ నగరం ప్రపంచ వ్యాక్సిన్ రాజధాని స్థాయి నుండి సమగ్ర జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధి పథంలో ప్రపంచవ్యాప్త ఇన్వెస్టర్లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# మోదీతో ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ భేట

స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ సముద్రంలోకి అక్కడే దూకారు గతేడాది మార్సెయిల్‌లో ఆయనకు నివాళులు అర్పించే అవకాశం నాకు లభించింది. ఈసారి, మెక్రాన్ ఏఐ సమ్మిట్ కోసం భారత్‌కు రాగా గేట్‌వే ఆఫ్ ఇండియా అయిన ముంబయిలో స్వాగతించడం మన అదృష్టం" అన్నారు. ఈ క్రమంలోనే భారత్, ఫ్రాన్స్ మధ్య ప్రత్యేక అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు.

"ఆవిష్కరణ ఏడాదితో ప్రారంభమైన భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రజల భాగస్వామ్యంగా మారుస్తున్నాం, ఎందుకంటే ఈ ఆవిష్కరణ సహకారం ద్వారా జరుగుతుంది. అందువల్ల, భారత్-ఫ్రాన్స్ ఆవిష్కరణ సంవత్సరంలో మా లక్ష్యం ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం. అవి రక్షణ, ఎనర్జీ, అంతరిక్షం లేదా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు సహా ప్రతి రంగంలోనూ పరిశ్రమలు, ఆవిష్కర్తలను అనుసంధానిస్తాం స్టార్టప్‌లు,ఎంఎస్ఎంఈల మధ్య బలమైన నెట్‌వర్క్‌లను నిర్మిస్తాం విద్యార్థులు, రిసెర్చ్‌ల మార్పిడిని సులభతరం చేస్తాం ఉమ్మడి ఆవిష్కరణల కోసం కొత్త కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు.

# మాది రాణీ రుద్రమ, సమ్మక్క-సారక్కల జాతి

సమ్మక్క సారక్క, దొడ్డి కొమురయ్య వంటి తెలంగాణ మహాపురుషుల జాతి అని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తాము ప్రతిపక్షంలోకి వచ్చాక కేసీఆర్‌ను తూలనాడుతూ కొంతమంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ జాతి గురించి అడుగుతున్నారని, కానీ తెలంగాణ మట్టితో మమేకమైన వారికి, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వారికి, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి నడిచిన వారికి మాత్రమే జాతి అంటే ఏమిటో తెలుస్తుందని అన్నారు. కానీ సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్‌ది ఏ జాతి, ఎవరికి జాతిపిత అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తెలంగాణ వాదుల జాతి, తెలంగాణ ద్రోహుల జాతులు ఉన్నాయని అన్నారు. "సమైక్యాంధ్రవాదుల సంచులు మోసే సన్నాసులకు జాతి తెలియదు.

నీతి తెలియదు. లాఠీ దెబ్బలు తిన్నవారికి, జైళ్లకు వెళ్లిన వారికి, తుపాకీలకు ఎదురొడ్డి నిలబడ్డ వారికి జాతి అంటే, జాతి అస్థిత్వం అంటే ఏమిటో తెలుసు. ఉద్యమకారుల పైకి తుపాకులు తీసుకెళ్లిన ద్రోహులకు జాతి నిర్వచనం ఎలా తెలుస్తుంది. రక్తంలో పౌరుషం ఉంటే, డీఎన్ఏలో ఉద్యమం ఉంటే ఆత్మాభిమానం అనేది ఎక్కడైనా నీ శరీరంలో ఉంటే నీకు జాతి అంటే ఏమిటో, జాతి చరిత్ర అంటే ఏమిటో తెలుస్తుంది. కానీ జై తెలంగాణ నినాదం ఇవ్వడానికే భయపడేవారికి, తెలంగాణ సోయిలేని సన్నాసులకు జాతి విలువ ఎన్నటికీ తెలియదు" అని కేటీఆర్ ధ్వజమెత్తారు. "కొందరు అడుగుతున్నారు నీది ఏ జాతి అని. ఏ జాతికి జాతి పిత అని అడుగుతున్నారు. వారికి నేను సమాధానం చెబుతున్నాను.

ఏ జాతి అనే అల్పుడికి నేను చెబుతున్నాను. రాజ్యతంత్రం నడిపిన రుద్రమ జాతి మాది. జల్ జంగల్ జమీన్ అని కొట్లాడిన కొమురంభీం, అస్తిత్వం కోసం అమరులైన సమ్మక్క, సారక్క, కోటల మీద జెండా ఎగురవేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న, భూస్వాముల దోపిడి మీద కొట్లాడిన దొడ్డి కొమురయ్య, బరిలో బందూకు పట్టి దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ, సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ, సిపాయిల తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తుర్రెబాజ్ ఖాన్, ప్రాంతం వాడు మోసం చేస్తే ప్రాంతంలోనే ఉప్పుపాతర వేస్తామన్న కాళోజీ, నా తెలంగాణ కోటి రతనాల అన్న దాశరథి, విద్యార్థి అమరవీరుల జాతి మాది" అని కేటీఆర్ ఉద్ఘాటించారు.

# క్యాతనపల్లిలో హైటెన్షన్

మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అదే సమయంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి బాల్క సుమన్ కూడా అక్కడకు చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

**- ఉద్రిక్తతల కారణంగా ఎన్నిక వాయిదా**

పరిస్థితి విషమించడంతో ఇరు పార్టీల కార్యకర్తలు పరస్పరం నినాదాలు చేసుకుంటూ ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో మంత్రి వివేక్ ప్రయాణిస్తున్న కారుపై ఆందోళనకారులు రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో మంత్రి కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. మంత్రికి ఎటువంటి గాయాలు కానప్పటికీ, పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి లాఠీచార్జి చేశారు. ఈ తోపులాటలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు గాయపడ్డారు. మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ పోలీసు బలగాలను మోహరించారు. ఈ ఉద్రిక్తతల కారణంగా చైర్మన్ ఎన్నికను వాయిదా వేశారు.

**- బాల్క సుమన్‌పై హత్యాయత్నం కేసు పెట్టాలని వివేక్ డిమాండ్**

ఘటన అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి అత్యవసర ప్రెస్ మీట్ నిర్వహించారు. బాల్క సుమన్ కావాలనే గూండాలను రప్పించి తనపై దాడి చేయించారని ఆయన ఆరోపించారు. ఓటమి భయంతోనే బిఆర్ఎస్ నేతలు భౌతిక దాడులకు దిగుతున్నారు. నాపై జరిగిన ఈ దాడి కేవలం రాజకీయ ఘర్షణ కాదు, ఇది పక్కా ప్రణాళికతో జరిగిన హత్యాయత్నం అని వివేక్ ఆరోపించారు. బాల్క సుమన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, ఆయనపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికను బాల్క సుమన్ హింసాత్మకంగా మార్చారని మండిపడ్డారు.

**- మంత్రే అరాచకం చేస్తున్నారని బాల్క సుమన్ ఆరోపణ**

మంత్రి ఆరోపణలను మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్రంగా ఖండించారు. మంత్రి వివేక్ అధికార బలంతో కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఎన్నికను ఏకపక్షంగా గెలుచుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. మంత్రి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి డ్రామాలు ఆడుతున్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బిఆర్ఎస్ నాయకులను వేధిస్తున్నారు. అరెస్టులకు మేము భయపడే ప్రసక్తే లేదు అని సుమన్ స్పష్టం చేశారు. క్యాతనపల్లి ప్రజలు కాంగ్రెస్ అరాచకాలను గమనిస్తున్నారని, త్వరలోనే వారికి బుద్ధి చెబుతారని కౌంటర్ ఇచ్చారు.

**- బాల్క సుమన్‌ను అరెస్టు చేస్తారా?**

మంత్రి వివేక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసే ప్రక్రియలో ఉన్నట్లు సమాచారం. బాల్క సుమన్‌ను ఏ క్షణమైనా అరెస్ట్ చేసే అవకాశం ఉందన్న ప్రచారంతో చెన్నూరు నియోజకవర్గంలో ఉద్రిక్తత కొనసాగుతోంది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఫలితం ఎలా ఉన్నా, ఈ ఘటనతో అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ శ్రేణుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది.

# అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటాం

ఈ వ్యవస్థ ద్వారా ఖచ్చితంగా నమోదవుతుందని అయ్యన్న పాత్రుడు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా కేవలం జీతాలు తీసుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేల విషయంలో త్వరలోనే కఠిన నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగం చేయకుండా జీతాలు తీసుకుంటే ఎవరూ ఊరుకోరని, మరి అసెంబ్లీకి రాకుండా ప్రజా ధనాన్ని జీతాల రూపంలో ఎలా తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఈ సమస్యపై గతంలో లక్నోలో జరిగిన స్పీకర్ల సమావేశంలో కూడా తాను మాట్లాడానని అయ్యన్నపాత్రుడు గుర్తుచేశారు. విధులకు రాని ప్రజాప్రతినిధులను వెనక్కి పిలిపించే రికాల్ విధానం చాలా దేశాల్లో ఉందని, మన దేశంలో కూడా దీనిని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై పార్లమెంటుకు కూడా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. విశాఖపట్నం సభలో తాను ఈ విషయం చెప్పినప్పుడు 80 శాతం మంది ప్రజలు ఏకీభవించారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, అసెంబ్లీలో నిర్వహించిన చిన్న పిల్లల 'మాక్ అసెంబ్లీ' గురించి స్పీకర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేల కంటే ఆ పిల్లలే అద్భుతంగా మాట్లాడారని కొనియాడారు. ఇప్పుడు అసెంబ్లీని సందర్శించడానికి పాఠశాలల నుండి సుమారు 200 దరఖాస్తులు వచ్చాయని, రాయలసీమ నుండి విశాఖ వరకు అన్ని ప్రాంతాల విద్యార్థులు అసెంబ్లీని చూడటానికి ఆసక్తి చూపుతున్నారని ఆయన వెల్లడించారు.

# ప్రాణదాతలుగా సేవలందించడం వల్లే వైద్యులకు అత్యున్నత గౌరవం

ఆర్తిగా చూస్తాడు. వారు మీ నుంచి కేవలం మందులనే కాదు, నమ్మకాన్ని, భరోసాను ఆశిస్తారు. మీరు ఇచ్చేది కేవలం ప్రిస్క్రిప్షన్ కాదు, వారిలో చిగురింపజేసే ఆశ. కోవిడ్-19 సమయంలో ప్రపంచమంతా ఇళ్లకే పరిమితమైతే, ప్రాణాలను పణంగా పెట్టి వైద్యులు సేవలందించారు. అందుకే సమాజం మిమ్మల్ని దేవుడి తర్వాత అంతటి వారిగా చూస్తుంది" అని అన్నారు.

**- దినదినాభివృద్ధి చెందిన మంగళగిరి ఎయిమ్స్**

ఈ స్నాతకోత్సవం కేవలం ఒక వేడుక కాదని, విద్యార్థులుగా ప్రవేశించి జీవన సంరక్షకులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న పరివర్తన అని లోకేశ్ అభివర్ణించారు. "ప్రాంతీయ అసమతుల్యతలను సరిదిద్దే జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా ఎయిమ్స్ భావించబడుతోంది. 2015లో అతి సామాన్యంగా ప్రారంభమైన మంగళగిరి ఎయిమ్స్, నేడు అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, సూపర్ స్పెషాలిటీ కోర్సులతో 1,300 మందికి పైగా విద్యార్థులతో ఒక సమగ్ర సంస్థగా ఎదిగింది. కొన్ని పడకల నుంచి నేడు దాదాపు 650 పడకలకు విస్తరించింది. ఓపెన్-హార్ట్ సర్జరీలు, కిడ్నీ మార్పిడి, రోబోటిక్ మోకాళ్ల మార్పిడి వంటి అధునాతన సేవలను అందిస్తోంది. ఈ సంస్థ బోధన, పరిశోధన, రోగి సంరక్షణ అనే మూడు స్తంభాలపై నిలిచి ఉంది. వీటికి 'నమ్మకం' అనే నాలుగో స్తంభాన్ని కూడా మీరు జోడించాలి" అని ఆయన సూచించారు. ఇప్పటివరకు 45 లక్షలకు పైగా ల్యాబ్, డయాగ్నస్టిక్ సేవలు అందించడం సంస్థ విస్తరిస్తున్న ఆశలకు ప్రతీక అని కొనియాడారు.

**- మీరే ఈ దేశపు నిజమైన హీరోలు**

యువ వైద్యులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "మీరే ఈ దేశపు నిజమైన హీరోలు. సాంకేతికత ఎంత మారినా, కృత్రిమ మేధస్సు (ఏఐ) మీ నైపుణ్యానికి సహాయపడినా.. వైద్యుడి స్పర్శలోని స్వస్థత శక్తికి సాటిలేదు. ఒక్కోసారి మందుల కన్నా మీరిచ్చే భరోసాయే రోగాన్ని నయం చేస్తుంది. డబ్బు చెల్లించలేని రోగిని ఎలా చూస్తారు, నిరక్షరాస్యులకు ఎలా వివరిస్తారనే దానిపై మీ మానవత్వం ఆధారపడి ఉంటుంది" అని అన్నారు. వైద్యులకు వినయం గొప్ప లక్షణమని, గిరిజన ప్రాంతాలను సందర్శించి అక్కడి ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

**- నైతికతను ఎన్నడూ మరువద్దు**

"మీరు అందుకున్న పట్టా వైద్య విద్య పూర్తి చేసిన సర్టిఫికేట్ మాత్రమే కాదు, నిరంతరం నేర్చుకోవడానికి పొందిన లైసెన్స్. డాక్టర్ నేర్చుకోవడం ఆపివేసిన క్షణమే, రోగులు ఇబ్బంది పడతారు. లాభాపేక్షతో మందులు సూచించవద్దు, సౌకర్యం కోసం రాజీ పడవద్దు. మీ వృత్తి మీ హృదయంలోని మానవత్వాన్ని ప్రతిబింబించాలి. ఓటమిని విజయానికి సోపానంగా భావించి, కష్టాలను అధిగమించాలి. తెల్ల కోటు ధరించినప్పుడు దాని గౌరవాన్ని నిలబెడుతూ, రోగులపై ప్రేమతో ముందుకు సాగండి" అని మంత్రి లోకేశ్ ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య, రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, మంగళగిరి ఎయిమ్స్ అధ్యక్షుడు మేజర్ జనరల్ డాక్టర్ తపన్ కుమార్ సాహా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అంతం శాంత సింగ్, అధ్యాపకులు, పట్టభద్రులైన వైద్యులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పొద్దున్నే ఫీల్డ్‌లో లేపోతే పోస్ట్ ఊస్టింగే

సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. అదే సమయంలో చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ అధికారులు, కమిషనర్లపై సీరియస్ అయ్యారు. ఉదయమే కమిషనర్లు, జోనల్ కమిషనర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఇక హైదరాబాద్ నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో స్కైవాక్ బ్రిడ్జిల ఏర్పాటు పైన అధ్యయనం చేయాలని సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ దగ్గర్లో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అడ్వర్టైజింగ్ బోర్డులు ఏర్పాటు చేయడంపై జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఆదాయం చేజారిపోకుండా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వర్టైజింగ్ బోర్డులు కేటాయించాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి ఏడాదికి ఒకసారి ఫీజులను వసూలు చేయాలని ఆదేశారు. అదే సమయంలో అనుమతి లేకుండా అడ్వర్టైజింగ్ బోర్డులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిటీలో స్ట్రీట్ లైట్ల నిర్వహణలో సరైన చర్యలు చేపట్టాలని తెలిపారు. స్ట్రీట్ లైట్ల నిర్వహణ విషయంలో యూనికోడ్ పాటించాలని.. జంక్షన్?ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నగరంలో ఉన్న అన్ని పార్కుల వివరాలను కూడా సేకరించాలని తెలిపారు. అదే సమయంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు పూర్తి కావడంతో కొత్తగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లకు ఒక రోజు ట్రైనింగ్ ఇవ్వాలని మున్సిపల్ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్‌రాజ్, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ఉండాలా, వద్దా

పక్షాన నిలిచింది. లాటరీ పద్ధతిలో కాంగ్రెస్ కౌన్సిలర్ తూనం శ్రవణ్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

**- లాటరీ పద్ధతిలో కాంగ్రెస్‌కు తొర్రూరు మున్సిపల్ పీఠం**

తొర్రూరు మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులు ఉండగా భారత రాష్ట్ర సమితి 9 సీట్లు గెల్చుకుంది. కాంగ్రెస్ పార్టీకి ఏడు వచ్చాయి. కేవలం వార్డు సభ్యుల సంఖ్యను చూస్తే దీ=ా స్పష్టమైన ఆధిక్యంలో నిలిచింది. ఎక్స్ అఫీషియో ఓట్లతో మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో ఇరు పార్టీల బలం సమానం కావడంతో, అధికారులు లాటరీ పద్ధతిని అనుసరించారు. ఈ లాటరీలో అదృష్టం కాంగ్రెస్ పార్టీని వరించింది. దీంతో తొర్రూరు మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ దక్కించుకుంది.

**- కన్నీటి పర్యంతమైన ఎర్రబెల్లి - రాజకీయ సన్యాసంపై వ్యాఖ్యలు**

ఈ రాజకీయ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియా ముందు బహిరంగంగానే కన్నీరు పెట్టుకున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అసహ్యం కలిగిస్తున్నాయని, విలువలు లేని రాజకీయాల్లో తానూ కొనసాగాలా వద్దా అనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. రాజ్యాంగ విరుద్ధంగా అధికార యంత్రాంగాన్ని వాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామికంగా వ్యవహరించిందని ఆయన మండిపడ్డారు. రాత్రింబవళ్లు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తాను ఏ సమాధానం చెప్పాలో అర్థం కావడం లేదని చెబుతూ ఆయన బావోద్వేగానికి లోనయ్యారు.

**- పోలీస్ స్టేషన్‌లో ఉద్రిక్తత- అండగా నిలిచిన నేతలు**

మున్సిపల్ ఎన్నికల వేళ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పోలీసులు ఎర్రబెల్లి దయాకర్ రావును అదుపులోకి తీసుకుని నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలియగానే మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ తమ మద్దతుదారులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ పోలీసుల తీరుపై వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎర్రబెల్లిని పరామర్శించిన నేతలు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించడం తగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఐబొమ్మ రవికి బెయిల్ మంజూరు

రవికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా భారతదేశం విడిచి బయటికి వెళ్లొద్దని ఆదేశించింది. ఈ క్రమంలోనే తన పాస్‌పోర్టును కోర్టులో అప్పగించాలని ఆదేశాలు జారీ చేసింది. జైలు నుంచి బయటికి వచ్చిన తర్వాత నిత్యం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ సీసీఎస్ పోలీసుల ముందు హాజరు కావాలని తేల్చి చెప్పింది.

ఇక సినిమాలను ఇమంది రవి పైరసీ చేయడం వల్ల సినిమా ఇండస్ట్రీకి రూ.వేల కోట్ల నష్టం వచ్చినట్లు హైదరాబాద్ పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా ఇలా సినిమాలు పైరసీ చేసి వాటిని ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేవాడని తెలిపారు. బెట్టింగ్ యాప్‌ల ద్వారా ఇమంది రవి కోట్ల రూపాయల సొమ్మును దాచినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇలా అక్రమంగా పోగు చేసిన డబ్బులతో ఇమంది రవి భారతదేశం విడిచిపారిపోయాడని అండమాన్ నికోబార్ దీవుల్లోని ఒక ద్వీపంలో నివసిస్తున్నట్లు తేలింది. ఇక అక్కడే పౌరసత్వం కూడా తీసుకున్నాడని పోలీసులు వెల్లడించారు. ఇక పోలీసులు అతడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేయగా అరెస్ట్ చేయడాని కంటే ముందు ఐబొమ్మ వెబ్‌సైట్‌లో దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకే సవాల్ విసిరాడు. దీంతో ఈ కేసును మరింత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న హైదరాబాద్ పోలీసులు అతడిని పక్కా ప్రణాళికతో అరెస్ట్ చేశారు. అయితే ఇమంది రవిని పోలీసులు నవంబర్‌లో అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకుని విచారణ చేసినప్పటికీ అతడి నుంచి పూర్తిగా వివరాలను రాబట్టలేకపోయారు. ఏది అడిగినా తనకు తెలియదని తనకు సినిమాల పైరసీతో ఎలాంటి సంబంధం లేదని ఇమంది రవి చెప్పడం గమనార్హం. ఇక అరెస్ట్ అయినప్పటి నుంచి పలు మార్లు బెయిల్ కోసం ఇమంది రవి ప్రయత్నాలు చేసినప్పటికీ ఎదురుదెబ్బలే తగిలాయి. ఇక తాజాగా ఎట్టకేలకు అతడికి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదల కానున్నాడు.

# మదనపల్లె బాలిక హత్యపై తీవ్ర విచారం

ఆ ఇంట్లో నివసించే కులవర్ధన్ అనే వ్యక్తిపై అనుమానంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటన తెలియగానే స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బాలిక కుటుంబ సభ్యులు, స్థానికులు మదనపల్లె-కదిరి బైపాస్ రోడ్డుపై ఆందోళనకు దిగారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్ ఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. హోం మంత్రి వంగలపూడి అనిత కూడా బాలిక కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, బెయిల్ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పెద్దల భరోసాతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించి, బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించేందుకు అంగీకరించారు.

# శాసనమండలిలో రభస చేయించి జగన్ ఇంట్లో నవ్వుకుంటున్నారు

**ప్రజా సమస్యల మీద, రాష్ట్ర బడ్జెట్ మీద చర్చించే ఓపిక వైసీపీకి లేదు**

**శాసనమండలి చైర్మన్ పోడియం మీదకు వైసీపీ ప్రజా ప్రతినిధులు ఎక్కడాన్ని జనసేన పార్టీ ఖండిస్తోంది**

**విలువైన సభా సమయాన్ని వైసీపీ కావాలని వృథా చేస్తోంది**

**అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడిన జనసేన ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, నిమ్మక జయకృష్ణ**



అమరావతి (ప్రశ్న న్యూస్)ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రూపొందించిన బడ్జెట్ మీద చర్చించాల్సిన విపక్ష పార్టీ తన సంఖ్యా బలం ఎక్కువగా ఉందని శాసన మండలిలో రభస చేస్తోంది. పార్టీ ఎమ్మెల్సీల చేత పోడియం ఎక్కించి మరీ సమావేశాలకు అంతరాయం కలిగించి ఆ పార్టీ నాయకుడు జగన్ వికృతానందం పొందుతున్నారని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద ఆయన పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ "అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని, అన్ని రంగాలను అభివృద్ధి వైపు నడిపించేలా రాష్ట్ర బడ్జెట్ ఉంది. పాలన వ్యవహారాల్లో ఆధునిక టెక్నాలజీకి అధిక ప్రాధాన్యమిచ్చేలా, పోలవరం అమరావతి వంటి ప్రాజెక్టులు పూర్తిచేసేలా బడ్జెట్లో కేటాయింపులు చేశారు. బీసీ వర్గాలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ సుమారు రూ.50 వేల కోట్లకు పైగా బడ్జెట్లో కేటాయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఇలాంటి ఎన్నో అంశాలు బడ్జెట్లో ఉన్నాయి. దీని మీద చర్చించాల్సిన వైసీపీ శాసనమండలిలో తన బల ప్రదర్శన చేయడానికి ఎక్కువ ఆరాటపడుతోంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు వైపు ప్రణాళిక లక్ష్యంతో రూపొందించిన బడ్జెట్ మీద సుహృద్భావ వాతావరణంలో చర్చించే ఓపిక వైసీపీకి లేదు. శాసనమండలిలో రభస చేయించి, బడ్జెట్ మీద కావాలనే వైసీపీ పక్కదోవ పట్టించింది. వైసీపీ పార్టీ నాయకుడికి గొడవ, గోల లేకపోతే నిద్ర పట్టదు. విలువైన సభా సమయాన్ని కావాలనే వైసీపీ నాశనం చేస్తోంది" అన్నారు.

**ఇదేం పద్ధతి? : నిమ్మక జయకృష్ణ, పాలకొండ శాసనసభ్యులు**

ఈ సందర్భంగా పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ "శాసనసభలో తమకు సరైన సమయం ఇవ్వడం లేదంటూ గెలిచిన 11 మంది సభ్యులు శాసనసభకు రాకుండా మానేశారు. అదే శాసనమండలిలో ఎక్కువ మంది సభ్యులు ఉండి, చర్చించేందుకు తగినంత సమయం ఉన్నా కూడా బడ్జెట్ మీద చర్చను వైసీపీ పక్క దోవ పట్టించింది. వైసీపీకి కావలసింది కేవలం సభలో రభస చేయడం తప్ప ప్రజా సమస్యలను చర్చించి పరిష్కరించే ఉద్దేశం లేదు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి మీద దృష్టి పెట్టింది. దానికి సమగ్ర ప్రణాళికతో బడ్జెట్ రూపొందించింది. దీనిపై మాట్లాడేందుకు వైసీపీ నేతలకు ధైర్యం సరిపోక కావాలనే సభలో రచ్చ చేస్తున్నారు. అప్రజాస్వామిక రీతిలో- చైర్మన్ పోడియం ఎక్కి మరి శాసనమండలిలో రభస చేసిన వైసీపీ తీరును జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది" అన్నారు.

# విజయవాడలో ఘనంగా వెటరన్స్ డే వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన హోం మంత్రి అనిత**



విజయవాడ(ప్రశ్న న్యూస్) సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'వెటరన్స్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై సైనిక వీరులకు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, సైనిక వీరులకు గౌరవ వందనం స్వీకరించడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. యూనిఫామ్‌లో ఉన్నా లేకపోయినా మాజీ సైనికులు సరిహద్దుల్లోనే కాకుండా సమాజంలోనూ, విపత్తుల సమయంలో అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. దేశ నిర్మాణంలో వారి సహకారం అమూల్యమని పేర్కొన్నారు. దేశాన్ని కుటుంబం, కులం, మతం కంటే ఎక్కువగా ప్రేమించడం అంటే ఏమిటో మాజీ సైనికులు తమ సేవల ద్వారా దేశానికి చూపించారని అన్నారు. సైనికులతో సమానంగా త్యాగం చేస్తున్న వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాజీ సైనికుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని వెల్లడించారు. ప్రత్యేకంగా సైనిక్ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి మాజీ సైనికుల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. యువత కూడా మాజీ సైనికుల సేవలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, దేశభక్తి లక్షణాలను పెంపొందించుకోవాలని హోం మంత్రి పిలుపునిచ్చారు

## ముత్యాల రెడ్డికండ్రిగ -మంగళం రోడ్డు నిర్మాణం కు రు. కోటి 50 లక్షలు మంజూరు ; ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



నగిరి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ స్ట్రెంత్ నింగ్ ప్రాజెక్ట్ (ఏపీ ఆర్ ఆర్ ఎస్ పి)కింద విజయపురం మండలం కు సంబందించితిరుత్తని -నాగలాపురం నుండి నెట్టేరి కనకమ్మ సత్రం రోడ్డు వరకు ముత్యాలరెడ్డి కండ్రిగ, మంగళం మీదుగా వెళ్లే రోడ్డు నిర్మాణం కు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.ఎన్నో ఏండ్లుగా ఈ రోడ్డు గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేసి కష్టాలు తీర్చాలని పలు గ్రామాల ప్రజలు నగరి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ స్పందించి అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా ఈ రోడ్డు నిర్మాణంకు రు. ఒక కోటి యాభై లక్షలు మంజూరు చేయించారు. ఎమ్మెల్యే కు, కూటమి ప్రభుత్వం కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## తప్పుడు చికిత్సతో ప్రాణం తీసిన బెహరా ఆసుపత్రి

**స్థానిక పత్రికలను పంపిణీ చేసే కె .వెంకట్రావు మృతి**

**-డాక్టర్లు. యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమన్న బంధువులు**



విశాఖపట్నం(ప్రశ్న న్యూస్)స్థానిక పత్రికలను పంపిణీ చేసే కె .వెంకట్రావు(65) మృతికి గోపాలపట్నంలోని బెహరా ఆసుపత్రి డాక్టర్లు, యాజమాన్యమే కారణమని ఆయన కుమారుడు కె. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఘటనపై గోపాలపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన నేపథ్యంలో కేజీహెచ్ మార్చ్యూరికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించారు. 17:02:2026 మార్చురీ వద్ద మీడియాతో మాట్లాడుతూ కాలుకు గాయమై ఆసుపత్రికి వస్తే ప్రాణం తీసారని శ్యాం ప్రసాద్ ఆరోపించారు. సంబంధిత డాక్టర్లు, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని , ఆసుపత్రిపై సమగ్ర దర్యాప్తు చేయాలనీ వెంకటరమణ తెలియచేశారు. వేపగుంట ప్రాంతంలో నివాసం ఉంటున్న కె .వెంకట్రావు స్థానిక పత్రికలను పంపిణీ చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు శనివారం మధ్యాహ్నం ఆయన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో బండి మీద నుండి జారీ పడిపోయారని తెలిపారు. దాంతో కాలికి గాయమై గోపాలపట్నంలో గల బెహరా ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్చామన్నారు. ఆర్థోపెడిక్ డాక్టర్ పరిశీలించి చిన్నపాటి ఆపరేషన్ అవసరమని చెప్పడంతో దానికి అంగీకరించామని తెలిపారు. 16:02:2026 మధ్యాహ్నం ఆపరేషన్ థియేటర్ కి తీసుకుని వెళ్లారని గంటలో డాక్టర్ బయటికి వచ్చి మత్తు మందు ఇచ్చామని దానికి ఆయన శరీరం సహకరించడం లేదని చెప్పారని వివరించారు.గంట తరువాత అతను చనిపోయారని చెప్పారన్నారు . కేవలం డాక్టర్ల తప్పుడు చికిత్స, హాస్పిటల్ యజమాని డాక్టర్ రవితేజ నిర్లక్ష్యం వల్లే వెంకట్రావు చనిపోయారని వారు ఆరోపించారు. ఆపరేషన్ ముందు ఆయనకు అన్ని వైద్య పరీక్షలు చేశారని అంతా బాగుందని చెప్పారని తెలిపారు. మత్తుమందు (అనస్థీషియా)మోతాదుకు మించి ఇవ్వటం వల్లే చనిపోయి ఉంటారని?భావిస్తున్నామని పేర్కొన్నారు. అసలు మత్తు ఇచ్చిన డాక్టర్ అనస్థీషియా డాక్టరో కాదో తేలాలన్నారు. చనిపోయిన వెంటనే తమకు చెప్పకుండా రెండు గంటలపాటు రహస్యంగా ఉంచారని పేర్కొన్నారు. ఇంత అన్యాయానికి గురైన తాము హాస్పిటల్ యజమాని డాక్టర్ బెహరా రవితేజను సంప్రదిస్తే తమ పట్ల దారుణంగా మాట్లాడారని వాపోయారు. దిక్కున వాడి కీ చెప్పుకోండి ..కేసు పెట్టుకోండి. మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి ఎవ్వరు ఏమి చేయలేరు మీరు ఎక్కడికి వెళ్ళినా ఏమి జరగదు అంటూ దురుసుగా మాట్లాడుతూ, బెదిరింపులకు దిగిరారని తెలిపారు. మీడియాతో మాట్లాడిన వారిలోబంధువులు ఉన్నారు.గోపాలపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన బెహరా ఆసుపత్రి యాజమాన్యం రాజకీయ పలుకుబడి కలగడంతో తొలుత పోలీసుల నుండి ఎలాంటి స్పందన రాలేదు. సోమవారం సాయంత్రం 5 గంటలకే గోపాలపట్నం పోలీస్ స్టేషన్ కు ఇచ్చిన ఫిర్యాదు విషయంలో తాత్సారం చేయటంతో స్థానిక పత్రికల ప్రతినిధులు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ , ఏసిపి లకు ఫిర్యాదు చేయడంతో గోపాలపట్నం పోలీసులు ఫిర్యాదు స్వీకరించి రాత్రి 11 గంటలకుకేసు నమోదు చేశారు. ఆ తర్వాత మృతదేహాన్ని బెహరా ఆసుపత్రి నుండి కేజీహెచ్ మార్చ్యూరికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోస్టుమార్టం జరగనున్నది. పోలీసు కమిషనర్ డా.శంక బ్రత బాగ్చి వెంటనే స్పందించి డాక్టర్ల గ్రూప్ తో పోస్టుమార్టం చేయాలని కేజీహెచ్ స్థానిక అధికారులను కోరారు. దీంతో పోస్టుమార్టం కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. బాధితులు, స్థానిక పత్రికల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ హారేందిర ప్రసాద్ దృష్టికి 17:02:2026 తీసుకుని వెళ్లడంతో ఆయన స్పందించి బెహరా ఆసుపత్రి పై సమగ్ర దర్యాప్తు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు వచ్చారు.

## పలాస మున్సిపాలిటీకి మౌలిక సదుపాయాల కొరకు 122 కోట్లు మంజూరు చేయించిన: ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస (ప్రశ్న న్యూస్) పలాస మున్సిపాలిటీ కి సుమారు 122 కోట్లు మౌలిక సదుపాయాలు కొరకు ఎమ్మెల్యే గౌతు శిరీష రాష్ట్ర ప్రభుత్వం తో మంజూరు చేయించారు. పలాస మున్సిపాలిటీ అభివృద్ధి కొసం కృషి చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష కు కృతజ్ఞతలు తెలియ చేసిన మున్సిపాలిటీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు. ముందుగా గాంధీ విగ్రహం కు పూలమాలలు వేసి బాణసంచులు కలిసి ఒకరొకరు మీఠాయిలు తినిపించు కొన్నారు.పలువురు మాట్లాడుతూ. గత ప్రభుత్వం లో మంత్రిగా పనిచేసిన వారు కనీసం మున్సిపాలిటీ అభివృద్ధికి కి ఎటువంటి నిధులు మంజూరు చేయలేకపోయారని. మహిళా ఎమ్మెల్యే గా మొదటి సారి గెలిచిన సరే చాలా ఓర్పు, సహనం తో ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారని ఎమ్మెల్యే గౌతు శిరీష కు రుణపడి ఉంటామని నియోజకవర్గ ప్రజలు తెలిపారు.

## యూరియా సరఫరా పై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట(ప్రశ్న న్యూస్) పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నియోజకవర్గంలోని సహకార సంఘాల చైర్మన్లు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) యూరియా నిల్వలు , పంపిణీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య రైతులకు యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాలకు తక్షణమే యూరియా పంపిణీ చేయాలని సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, ఎక్కడైనా కొరత తలెత్తితే వెంటనే సమాచారం అందించి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేం చెప్పిందే ఐఏఎస్, ఐపీఎస్‌లు వినాల్సి వస్తుంది

**- వేలి ముద్రగాళ్లు కూడా సీఎం అవుతారు**

**- కష్టపడితే కానీ ఐఏఎస్, ఐపీఎస్‌లు కాలేరన్న కొండా సురేఖ**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అటు కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి తీవ్ర నష్టాన్ని తెస్తున్నాయి. గతంలో సినీ నటుడు నాగార్జున, ఆయన కుటుంబ సభ్యులపై తీవ్ర విమర్శలు చేసి పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంగళవారం రోజున ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన 10వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలకు తెరతీశారు. తాము రాజకీయ నేతలమని పేర్కొన్న కొండా సురేఖ రాజకీయాల్లో వేలు ముద్రగాళ్లు కూడా సీఎం అవుతారని చేసిన వ్యాఖ్యలు తీవ్ర సంచలనంగా మారాయి. ఎంతో కష్టపడితే గానీ ఐఏఎస్, ఐపీఎస్‌లు కాలేరని ఎంత కష్టపడి ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినా చివరికి తాము చెప్పింది వినాల్సిందేనని కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.గత 10 ఏళ్లలో తెలంగాణ హరితాభివృద్ధికి ఎఫ్‌సీఆర్ఐ కీలక వేదికగా మారిందని తెలిపారు. అడవులను పరిరక్షించడం, వాతావరణ మార్పుల నియంత్రణ, జీవ వైవిధ్య సంరక్షణలో నైపుణ్యం కలిగిన యూత్‌ను తయారు చేయడంలో ఎఫ్‌సీఆర్ఐ సంస్థలో ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు, పరిశోధన, మౌలిక వసతులు చాలా అభివృద్ధి చెందినట్లు పొగడ్తల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కొండా సురేఖ ఖాళీ అధ్యాపకుల పోస్టుల భర్తీతోపాటు సీనియర్ ఫ్యాకల్టీల నియామకం మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడంతోపాటు ప్రతిపాదనలు



పంపాలని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని భర్తీ చేస్తామని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. పోటీ పరీక్షలకు స్టూడెంట్స్ సిద్ధం అవ్వాలని పేర్కొన్న మంత్రి సురేఖ ఫారెస్ట్రీలో ఉన్న విస్తృత అవకాశాలను ఉపయోగించుకోవాలని తెలిపారు.

# ఐఏఎస్ శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టు షాక్

**- డిశ్చార్జ్ పిటిషన్లు కొట్టివేత**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఓఎంసీ ఓబుళాపురం మైనింగ్ కంపెనీ అక్రమ మైనింగ్ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారిణి వై. శ్రీలక్ష్మికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించలేదు. తనపై ఉన్న అభియోగాలను కొట్టివేయాలంటూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ మేరకు మంగళవారం వెలువరించిన తీర్పుతో ఆమె దాదాపు పదేళ్లుగా ఎదుర్కొంటున్న ఈ న్యాయపోరాటంలో మరో కీలక మలుపు చోటుచేసుకున్నట్లయింది. గతంలో తెలంగాణ హైకోర్టు ఈ కేసులో శ్రీలక్ష్మిపై ఉన్న అభియోగాలను కొట్టివేయడానికి నిరాకరించింది. విచారణను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ శ్రీలక్ష్మి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తూ , ఆ తీర్పునే సమర్థించింది. దీంతో ఆమెకు చట్టపరంగా ఉన్న ఒక ప్రధాన మార్గం మూసుకుపోయినట్లయింది.సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో ఇప్పుడు ట్రయల్ కోర్టులో విచారణకు లైన్ క్లియర్ అయ్యింది. ఓఎంసీకి లీజులు కేటాయించే క్రమంలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయన్న సీబీఐ ఆరోపణలపై ఇప్పుడు దిగువ కోర్టులో పూర్తిస్థాయి విచారణ జరగనుంది. ఇప్పటికే ఈ కేసుల్లో ఇతర నిందితులకు శిక్షలు ఖరారు అయ్యాయి. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిపై సీబీఐ తీవ్రమైన ఆరోపణలు చేసింది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ కార్యదర్శిగా ఉన్న సమయంలో, అధికార దుర్వినియోగానికి పాల్పడి గాలి జనార్దన్ రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి అక్రమంగా లీజులు కట్టబెట్టారని ఆమెపై అభియోగాలు ఉన్నాయి. ఈ కేసులో ఆమె గతంలో జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో కొనసాగుతున్న ఆమెకు, ఈ తీర్పు వ్యక్తిగతంగా మరియు వృత్తిపరంగా పెద్ద ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. గాలి జనార్దన్ రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ అనంతపురం జిల్లాలో ఇనుప ఖనిజం తవ్వకాల్లో భారీ అక్రమాలకు పాల్పడిందని 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది. నిర్ణీత సరిహద్దులను దాటి మైనింగ్ చేయడం, అటవీ ప్రాంతాలను ఆక్రమించడం మరియు ఇతర నిబంధనలను ఉల్లంఘించడంపై విచారణ మొదలైంది. అప్పట్లో పరిశ్రమల శాఖ కార్యదర్శిగా ఉన్న శ్రీలక్ష్మి, గాలి జనార్దన్ రెడ్డికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని సీబీఐ అభియోగాలు మోపింది. నిబంధనలకు విరుద్ధంగా లీజులను కేటాయించడం, లీజు మంజూరు ప్రక్రియలో కొన్ని కీలక పత్రాలను తారుమారు చేశారని ఆరోపణలు వచ్చాయి, గాలి జనార్దన్ రెడ్డితో కలిసి ప్రభుత్వానికి నష్టం చేకూర్చేలా కుట్ర పన్నారని సీబీఐ చార్జిషీట్‌లో పేర్కొంది.ఈ కేసులో భాగంగా శ్రీలక్ష్మి 2011లో అరెస్ట్ అయ్యారు. సుమారు పది నెలల పాటు ఆమె చంచల్‌గూడ



జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఆ సమయంలో ప్రభుత్వం ఆమెను సర్వీసు నుంచి సస్పెండ్ చేసింది. అనంతరం ఆమె బెయిల్‌పై విడుదలయ్యారు.శ్రీలక్ష్మి తనపై ఉన్న ఈ కేసును పూర్తిగా కొట్టేయాలని కోరడానికి ప్రధాన కారణం సాంకేతిక కారణాలు. ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి లేకుండా తనపై విచారణ చేపట్టడం చెల్లదని ఆమె వాదించారు. అయితే, ఇప్పుడు సుప్రీంకోర్టు విచారణ జరగాల్సిందే అని స్పష్టం చేయడంతో, ఆమె ఇక తదుపరి కోర్టు విచారణలకు హాజరు కావాల్సి ఉంటుంది.

# మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకునేవరకు పోరాటం కొనసాగిస్తాం

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య**

**ప్రజలు చూస్తున్నారు**

**భవిష్యత్ కమ్యూనిజం దే**

**సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు**

**ప్రారంభంయించిన కె రామకృష్ణ**

**మెడికల్ మాఫియా పై చర్యలు**

**తీసుకునేవరకు పోరాటం కొనసాగిస్తాం**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య**

కాకినాడ, (ప్రశ్న న్యూస్) సీపీఐ వంద సంవత్సరాల పోరాట చరిత్రను ప్రజలు గమనిస్తున్నారని శత జయంతి ఉత్సవాల ముగింపు సభ ఖమ్మంశీ లో లక్షలాది మంది మందితో జరిగిందని దాని తరువాత కొత్తగూడం కార్పొరేసన్ లో సీపీఐ జెండా ఎగిరిందని భవిష్యత్ అంత కమ్యూనిజం దే అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు మంగళవారం ఉదయం స్థానిక సూర్య రాయ కళ్యాణ మండపంలో సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలను ఆయన ప్రారంభించారు ఈ సమావేశాలు కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న కె రామకృష్ణ మాట్లాడుతూ ఖమ్మంలో జరిగిన శతవార్షికోత్సవాల సభకు యావత్ భారతదేశం నలుమూలల నుంచి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, మహిళలు, రైతులు, కార్మికులు భారీ సంఖ్యలో హాజరై కమ్యూనిస్టు ఉద్యమానికి మద్దతు ప్రకటించారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కూడా కమ్యూనిస్టుల చారిత్రక పాత్రను, వారు సాధించిన ప్రజా విజయాలను ప్రత్యేకంగా ప్రశంసించారని అన్నారు. 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం దేశంలో భూస్వామ్య దోపిడీకి, సామ్రాజ్యవాదానికి, కుల వివక్షకు, మత ద్వేషానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించిందని ముప్పాళ్ళ నాగేశ్వరరావు గుర్తు చేశారు. భూమి కోసం, పని కోసం, రొట్టె కోసం, హక్కుల కోసం జరిగిన ప్రతి కీలక పోరాటంలో సిపిఐ ముందు వరుసలో నిలిచిందన్నారు. దళితులు, పేదలు, మైనారిటీలు, గిరిజనులు, మహిళలు, కార్మిక వర్గాలకు సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యంగా పార్టీ నిరంతరం పనిచేసిందని వివరించారు. ఈ శతవార్షికోత్సవాల సందర్భంగా సిపిఐ తన పోరాట వారసత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ, ప్రజల సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని ప్రతిజ్ఞ చేసిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, భారత రాజ్యాంగాన్ని రక్షించడం, దేశ లౌకిక సంప్రదాయాన్ని కొనసాగించడం ఈనాటి అత్యవసర బాధ్యతగా మారిందన్నారు.

మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను నీరుగార్చి, నాలుగు లేబర్ కోడ్ల పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తుందని తీవ్రంగా విమర్శించారు. రైతాంగానికి గిట్టుబాటు ధరలు లేకుండా చేసి, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దేశ సంపదను కొద్దిమంది బడా కార్పొరేట్లకు దోచిపెట్టి, సామాన్య ప్రజలపై పన్నుల భారం మోపుతోందని మండిపడ్డారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద రాజకీయాలు ప్రజల మధ్య విభజనకు దారితీస్తున్నాయని, ఇది భారత ఐక్యతకు, సమైక్యతకు తీవ్రమైన ముప్పుగా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే రానున్న ఎన్నికల్లో భారత జనతా పార్టీని అధికారంలో నుంచి దించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అదేవిధంగా 14వ తేదీన మెడికల్ మాఫియా దోపిడీకి వ్యతిరేకంగా రాష్ట్ర, జిల్లా




స్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య మాట్లాడుతూ, సిపిఐ పార్టీని రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేయాలంటే ప్రతి పార్టీ సభ్యుడు అంకితభావంతో కింది స్థాయి నుంచి వాడవాడలా, గ్రామగ్రామాలుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీతో పాటు అనుబంధ సంఘాలను బలోపేతం చేసి, కార్మికులు, రైతులు, యువత, మహిళలను ఉద్యమాల్లో చురుగ్గా భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా భావజాల పోరాటాఆందోళనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం, వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే డిమాండ్లతో ఈ ఉద్యమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశం లో పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ , జాతీయ కార్యవర్గ సభ్యుడు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, ముప్పాళ్ల నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జే వీ సత్యనారాయణ మూర్తి, పి హరినాథ్ రెడ్డి, జంగాల అజయ్ కుమార్, డి జగదీష్, దేగ ప్రభాకర్, పి రామ అంజనులు, పి దుర్గాభవాని జల్లి విల్సన్ తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు విజన్‌కు ప్రపంచ గుర్తింపు

**- బిల్ గేట్స్ ప్రశంసలు రాష్ట్రానికి గర్వకారణం**

**ఆర్టీజీఎస్ నుంచి స్వర్ణాంధ్ర-2047 వరకు**

**చంద్రబాబు దూరదృష్టికి అంతర్జాతీయ మద్దతు**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**

అమరావతి (ప్రశ్న న్యూస్ )విజన్ ఉన్న నాయకుడు విలువ ప్రపంచానికి తెలిసింది. అందులో భాగం గానే ప్రపంచంలోనే అపర కుబేరుడు గా పేరు గాంచిన మైక్రోసాఫ్ట్ ఫౌండర్ గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనా విధానాన్ని, టెక్నాలజీ దూరదృష్టిని ప్రశంసించడం రాష్ట్రానికి గర్వకారణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రాన్ని బిల్ గేట్స్ సందర్శించి, అక్కడ అమలవుతున్న రియల్ టైమ్ గవర్నెన్స్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించడం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించిన పాలనా నమూనాపై ఆసక్తి చూపించడం ఆయన విజన్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందనే విషయాన్ని స్పష్టంగా చూపుతోందన్నారు.

### చంద్రబాబు దూరదృష్టిపై బిల్ గేట్స్ ప్రత్యేక ప్రశంసలు

బిల్ గేట్స్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్లోబల్ స్థాయి దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో పాలన, టెక్నాలజీ వ్యవస్థలను పరిశీలించిన తన అనుభవంలో, డిజిటల్ గవర్నెన్స్‌ను ప్రజల జీవితాలతో ఇంత సమర్థంగా మేళవించిన నాయకుడు చాలా అరుదని వ్యాఖ్యానించారు. డిజిటల్ గవర్నెన్స్ గురించి ప్రపంచ వేదికలపై తాను సిద్ధాంతపరంగా వివరిస్తుంటే, ఆ సిద్ధాంతాలను నేలమీద కార్యరూపం దాల్చేలా అమలు చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని బిల్ గేట్స్ స్పష్టం చేయడం విశేషమన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా పాలనను వేగవంతం




చేయడం, ప్రజల అవసరాలను రియల్ టైమ్‌లో గుర్తించి స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేయడం ఆయన ముందుచూపుకు నిదర్శనమని గేట్స్ ప్రశంసించారు.

## వృత్తిపరమైన ఒత్తిళ్లలో ఉన్నప్పటికీ, దైవచింతన మనసుకు ప్రశాంతతను ఇస్తుంది

**- ప్రింట్ మీడియా వైస్ ప్రెసిడెంట్ గడ్డం శివ కుమార్**

**-పోచమ్మ అమ్మవారికి జర్నలిస్ట్ శివ ప్రత్యేక పూజలు**

**-ఆధ్యాత్మిక సేవలో జర్నలిస్ట్ శివ కుటుంబసభ్యులు**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలకు పూజలు నిర్వహించడం తెలంగాణ ప్రజల సంప్రదాయం. ఈ క్రమంలోనే ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో గల శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా వృత్తిరిత్యా జర్నలిస్టుగా నిరంతరం ప్రజా సమస్యలపై గళం విప్పే జర్నలిస్ట్ శివ, కుటుంబ సభ్యులు భక్తి మార్గంలో నడుస్తూ అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలు ప్రజల దృష్టిని ఆకర్షించాయి.

**ఆధ్యాత్మిక సేవలో జర్నలిస్ట్ శివ కుటుంబ సభ్యులు :**

జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడమే కాదు, సమాజ శ్రేయస్సును కోరడమని మేడ్చల్ మండల ప్రింట్ మీడియా వైస్ ప్రెసిడెంట్ గడ్డం శివ కుమార్ మరోసారి నిరూపించారు. అమావాస్య సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయన మంగళవారం గ్రామ దేవత అయిన పోచమ్మ అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అవసరమైన సౌకర్యాల విషయంలో కమిటీ సభ్యులతో చర్చించి, తన వంతు సహకారాన్ని అందిస్తానని మాటిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తిపరమైన ఒత్తిళ్లలో ఉన్నప్పటికీ, దైవచింతన మనసుకు ప్రశాంతతను ఇస్తుందని, గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని తెలిపారు. నిరంతరం వార్తల సేకరణలో బిజీగా ఉండే ఒక జర్నలిస్ట్, ఇలా దైవకార్యాల్లో పాలుపంచుకోవడంపై గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. సమాజంలోని అన్యాయాలపై పోరాడటమే కాకుండా, మన సంస్కృతీ సంప్రదాయాలను గౌరవించడంలో శివతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ముందుండటం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కలిసిన

**కె.కోటపాడు నూతన సీఐ**



అనకాపల్లి (ప్రశ్న న్యూస్) అనకాపల్లి జిల్లా కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.కృష్ణ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీ కి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ కృష్ణ ని జిల్లా ఎస్పీ అభినందిస్తూ, విధి నిర్వహణలో అనుసరించాల్సిన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూసర్కిల్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడటంలో రాజీ పడకూడదు.అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి రవాణా మరియు వేధింపులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలి.ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి.రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేసి, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి.తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని, శాంతి భద్రతల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా సీఐ కృష్ణ జిల్లా ఎస్పీ కి వివరించారు.

## అత్యంత వైభవంగా ప్రారంభం అయిన శివపార్వతుల రథ మహోత్సవం

**రథాన్ని లాగిన గొట్టిపాటి లక్ష్మీ , లలిత్ సాగర్ దంపతులు**



దర్శి( ప్రశ్న న్యూస్) అద్దంకి రోడ్ లోని శివాలయం దేవస్థానం వద్ద శివాలయం లో విశేష పూజలు నిర్వహించి తదుపరి. అలంకరించబడిన రథంపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఉంచి ఊరేగింపుగా రథాన్ని లాగి ప్రారంభించిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ - లలిత్ సాగర్ దంపతులు. శివపార్వతుల రథ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శివనామ స్మరణ తో మార్మోగిన దర్శి పట్టణం లోని పురవీధులు. రథాన్ని లాగడం భక్తులకు ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిగా పుణ్యకార్యంగా చేపట్టారు ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య దేవస్థాన చైర్మన్ నారపుశెట్టి శివ, దర్శి సీఐ రామారావు , ఎస్సై మురళి , ఎమ్మార్వో శ్రావణ కుమార్ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కూటమి శ్రేణులు, మహిళలు, దర్శి పట్టణం పరిసర ప్రాంతాల నుండి వేలాదిగా పాల్గొన్న ప్రజలు.

# కొత్త చైర్ పర్సన్లకు అగ్ని పరీక్ష

**ఎల్లంపేట, అలియాబాద్, మూడు చింతలపల్లి లో సమస్యలే సమస్యలు**

**సమస్యలను పరిష్కరించడంలో చైర్ పర్సన్ లకు సవాళ్లే**









మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) అసలే అవి కొత్త మున్సిపాలిటీలు. ఆ మున్సిపాలిటీ ల లో సమస్యలే.. సమస్యలు. ఈ సమస్యలలో ఈ మూడు మున్సిపాలిటీలకు నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇక్కడ వరకు బాగానే ఉన్నా మూడు మున్సిపాలిటీలో రెండు మున్సిపాలిటీలకు చైర్పర్సన్ లు గా మహిళలు ఎంపికయ్యారు. ఒక మున్సిపాలిటీకి చైర్మన్ గా పురుషుడు ఎంపికయ్యాడు. ఎల్లంపేట అలియాబాద్ మున్సిపాలిటీలకు చైర్ పర్సన్ మహిళలు ఎంపిక కాగా మూడు చింతలపల్లికి చైర్మన్ ఎంపిక ఎంపికయ్యారు. వీరు మున్సిపల్ లో అడుగుపెట్టగానే సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. కొత్త మున్సిపాలిటీలు ఆపై.. కొత్త అభ్యర్థులు.. దీంతో సమస్యల పరిష్కరించడంలో కొత్త చైర్ పర్సన్ లకు అగ్ని పరీక్ష గా మారనుంది.

**అంతా కొత్త..కొత్త..**

జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి లో విలీనం కాగా కొత్తగా ఏర్పడ్డ అలియాబాద్ మూడు చింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీలు మిగిలాయి. వీడికి ఇటీవల ఎన్నికలను నిర్వహించి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలో సమస్యలు తాండవిస్తున్నాయి. 37 గ్రామపంచాయతీలతో ఏర్పడ్డ ఈ మూడు మున్సిపాలిటీలలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ మున్సిపాలిటీలకు ఏర్పడ్డ పాలకవర్గం సైతం అంత కొత్త వారే. దీంతో అంత కొత్త కొత్తగా ఉండే అవకాశం ఉంది.

**నిధులు లేక విలవిల**

కొత్తగా ఏర్పడ్డ మూడు మున్సిపాలిటీలలో నిధులు లేక వార్డులు విలవిలలాడుతున్నాయి. గ్రామాలలోని చిన్న సమస్యలను పరిష్కరించలేని పరిస్థితిలో కొత్తగా ఏర్పడ్డా ఈ మూడు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ మూడుమున్సిపాలిటీలకు సొంత భవనాలు లేవు. గ్రామపంచాయతీలుగా ఉన్న భవనాలనే మున్సిపాలిటీలుగా వాడుకుంటున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న మున్సిపల్ సిబ్బందికి సరిపడా భవనాలు మాత్రమే ఉండగా.. కొత్తగా వచ్చే పాలకవర్గం కు సరిపడ సదుపాయాలు లేవు. మున్సిపాల్టీలకు శాశ్వత భవనాలకు లేవు. దీనిని సైతం చైర్మన్లు, చైర్పర్సన్లు పరిష్కరించాల్సి ఉంటుంది.

**మౌలిక సదుపాయాలపై పాలకవర్గం దృష్టి సారించాలి**

గ్రామాలలో రోడ్డు సమస్య, మంచినీటి సమస్యలు వంటి మౌలిక సమస్యలపై చైర్ పర్సన్లు, చైర్మన్లు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొత్తగా ఏర్పడ్డ మూడు మున్సిపాలిటీలలో మౌలిక సమస్యలు సైతం పరిష్కారం కాక సతమతమవుతున్నారు నూతన పాలకవర్గం ఈ సమస్యలను పరిష్కరించే దిశలో ఆలోచన చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

# సంక్షేమ పాలనకు ప్రతీక కేసీఆర్

**- కేసీఆర్ ఆశయాల సాధనకు కట్టుబడి ఉంటాం**

**- 2028 లో సీఎంగా కేసీఆర్ సారే...!**

**- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు : ముద్దం రవీందర్ గౌడ్**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నేత ముద్దం రవీందర్ గౌడ్ నాయకత్వంలో యూత్ నాయకులు,కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపారమని కొనియాడారు. ఆయన పాలనలో రైతు బంధు, రైతుభీమా, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ వంటి పథకాల ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు మేలు చేకూరిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలుతో అనేక కుటుంబాలు ఆర్థిక భరోసా పొందాయని పేర్కొన్నారు.కేసీఆర్ ఆశయాల సాధన కోసం పార్టీ శ్రేణులు కట్టుబడి పనిచేస్తారని అన్నారు. ఆయన ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.గతంలో కేసీఆర్‌ను ప్రత్యక్షంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీస్సులు అందుకున్న సందర్భాన్ని గుర్తుచేసుకొని, రాబోయే 2028 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి, మళ్ళీ సీఎం గా కేసీఆరే ప్రభుత్వాన్ని నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పులి చంద్రయ్య, పచ్చునూరి సుధాకర్, గాజర్ల శ్రీనివాస్, మ్యాన జగదీష్, పెరుక మహేష్, పులి పర్శరాం, పెరుమాండ్ల తిరుపతి, సుద్దాల నరేష్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## లీజు ప్రతిపాదికన ప్రతిపాదనలు సిద్ధం చేయండి: కలెక్టర్ హిమాన్షు శుక్లా



నెల్లూరు (ప్రశ్న న్యూస్) ఉద్యాన వన నర్సరీ ఏర్పాటుకు పెన్నా, సంగం బ్యారేజ్ లేక మరేదైనా ప్రాంతంలో అనువైన ప్రదేశంలో 5 సంవత్సరముల లీజు ప్రాతిపదికన అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చాయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు.

మంగళ వారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని యస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలులు ఉద్యాన వన శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ఉద్యాన వన శాఖ అధికారులు ఆయా మండలాలలో ఒక ప్రత్యేక థీం తో పనిచేసి ఆ మండలాలకు గుర్తింపు వచ్చేలా చూడాలన్నారు. నిర్దేశిత లక్ష్య సాధన కాకుండా వినూత్నంగా ఆలోచించ వలసిన అవసరం ఉందని, తదనుగుణంగా నెల్లూరు జిల్లా వైపు అందరిని ఆకర్షించేలా చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ప్రాధాన్యతా రంగాలలో ఉద్యాన వన శాఖ ఒకటి అని అన్నారు. కలువాయి,సైదాపురం మరియు దుత్తలురులో ఉన్న కోల్డ్ స్టోరేజ్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఫాం పాండ్స్ ను పంచవలసిన అవసరం ఉందన్నారు. అంతే కాకుండా పాలీ హౌసెస్ లను పెంచాలని రాష్ట్రం మొత్తం నెల్లూరు వైపు చూసేలా ఉండాలన్నారు.

ఉద్యాన వన అధికారులు శాస్త్రీయ దృక్పదం నుండి బయటికి వచ్చి వినూత్నంగా ఆలోచించి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కొత్తదనం తో పెద్ద పెద్ద ఆలోచనలు చేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు, దానికి అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఒక జిల్లా ఒక ప్రాడక్ట్ గా గుర్తింపు ఉండాలన్నారు. మోడరన్ నర్సరీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఉద్యాన వస శాఖ సంబందిత శాఖలతో సమన్వయ పరచుకోవాలన్నారు. ప్రతి మండలం ఒక ఉద్యాన పంటల హబ్ గా ఉండలాన్నారు.

ఈ కార్యక్రమములో డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి నాగ రాజ కుమారి, మెప్మా అధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమణా రెడ్డి ఆ శాఖ అమలు చేస్తున్న పనుల పురోగతి పే పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసారు.

## పలాస ఆర్ఓబి నిర్మాణ ప్రాజెక్టు పనులను సమీక్షించిన కేంద్రమంత్రి: రామ్మోహన్ నాయుడు



పలాస (ప్రశ్న న్యూస్) పలాస ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన, పలాస ఆర్ఓబి ప్రాజెక్టు ఇప్పుడు వేగంగా రూపుదిద్దుకుంటోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్ఓబి కి అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చి, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులను తిరిగి ప్రారంభించడం జరుగుతుంది. భారతీయ రైల్వే జిల్లా యంత్రాంగం సమన్వయంతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ రోజు కేంద్ర మంత్రి కింజరాపు రాంమోహన్ నాయిడు పలాస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త వెంకన్న చౌదరి , శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆర్ఓబి నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు ఈ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి రావడానికి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ ఆర్ఓబి పూర్తి అయితే పలాస పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రయాణికులకు సౌకర్యవంతమైన రాకపోకలు కలుగుతాయి చెప్పడం జరిగిందిఆ తరువాత పలాస లో ఏర్పాటు కానున్న కేంద్రియ విద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని, తాత్కాలిక క్యాంపస్‌గా గుర్తించిన ప్రదేశాన్ని పరిశీలించారు అవసరమైన ప్రక్రియలను త్వరగా పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలని, తాత్కాలిక క్యాంపస్‌కు అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ పాఠశాల ద్వారా సాయుధ దళాల సిబ్బంది, కేంద్ర సంస్థల ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు లభిస్తాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకులు స్థానిక అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ కౌన్సిలర్

# మణికంఠ గౌడ్ బర్త్డే వేడుకలు

**- మణికంఠ గౌడ్కు ప్రముఖులు బర్త్డే శుభాకాంక్షలు**



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** మేడ్చల్ సర్కిల్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్న గారి మణికంఠ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం సైతం మణికంఠ గౌడ్ జన్మదిన వేడుకలను అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు హాజరై మనికంట గౌడు కు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి బర్త్డేలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బర్త్ డే కు 70 కిలోల కేక్

మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సైతం జన్మదిన వేడుకలను చట్టం ఈరోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసి బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బర్త్ డే సందర్భంగా రామన్న గారి మణికంఠ గౌడ్ మణికంఠ గౌడ్ 70 కిలోల కేకును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుడికి పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ అదనపు కార్య నిర్వహణ అధికారి వెంకయ్య చౌదరి



**శ్రీకాళహస్తి,(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తీశ్వరుడికి పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ అదనపు కార్య నిర్వహణ అధికారి వెంకయ్య చౌదరి, శ్రీ కాళహస్తీశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ తరపున అదనపు కార్య నిర్వహణ అధికారి వెంకయ్య చౌదరి, దంపతులు మంగళవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి తరపున పట్టు వస్త్రాలు తీసుకుని వచ్చిన అదనపు కార్య నిర్వహణ అధికారి వెంకయ్య చౌదరి, దంపతులకు శ్రీకాళహస్తీశ్వరాలయం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చైర్మన్ కొట్టే సాయి కుమార్ బిజెపి కోలా ఆనంద్ కుమార్ ఈవో టి. బాపిరెడ్డి ఆలయ సంప్రదాయాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. వస్త్రాల సమర్పణల అనంతరం టిటిడి అదనపు కార్య నిర్వహణ అధికారి వెంకయ్య చౌదరి, దంపతులు వాయులింగేశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. శ్రీ దక్షిణాది మూర్తి దర్శనం అనంతరం ఎమ్మెల్యే వెంకటసుధీర్ రెడ్డి చైర్మన్ కొట్టే సాయికుమార్ బిజెపి కోలా ఆనంద్ కుమార్ ఆలయ ఈవో వారికి స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందించారు. సదరు కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు తరపున వెంకయ్య చౌదరి, అదనపు కార్య నిర్వహణ అధికారి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్ పగడాల మురళి లక్ష్మీనారాయణ, రజిని, సావిత్రి, హేమావతి, విజయమ్మ, కౌసల్యమ్మ, శైలజ, వెంకట రామానాయుడు,ఆలయ ఈవో బాపిరెడ్డి, డి ఈ ఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, కోలా ఆనంద్, ఆలయ ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్ ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ఓ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణను సాధించిన ఉద్యమ నేత కెసిఆర్: బోసాని పవన్ కుమార్

**- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం యువ నాయకులు బోసాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడానికి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తొలి ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రాజేంద్ర నగర్ చౌరస్తాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాటర్ బాటిలను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,సర్వ బాబు యాదవ్,ఎమ్.డి. ముస్తాక్,దయాకర్ రెడ్డి,కిట్టు,టోనీ, చెగూరి శ్రీను,సీమ అశోక్,వెంకటేష్,ఆకాశ్,సునీల్, రఘు,మహేంద్ర యాదవ్స్థా నిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేసీఆర్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐదు విజయాలు కేసీఆర్ కు పుట్టినరోజు కానుక

**- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసి మెప్పు పొందండిద- నూతన మున్సిపల్ పాలకవర్గాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందన సందేశం..**

**- ఎర్రవల్లిలో కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గూడెం సోదరుడు మధుసూదన్ రెడ్డి**





**పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్)** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరవేసి.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి పుట్టినరోజు కానుకగా అందించామని.. ఇది తన జీవితంలో మర్చిపోలేని రోజని.. ఇందుకు సహకరించిన కార్యకర్తలకు.. సంపూర్ణ నమ్మకంతో ఆశీర్వదించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో ఇటీవల నూతనంగా ఎన్నికైన గడ్డపోతారం, జిన్నారం, ఇంద్రేశం మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో గెలుపు ఓటములు అత్యంత సహజమని.. ప్రజలు నమ్మకంతో గెలిపించిన ప్రజాప్రతినిధులందరూ ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి సంక్షేమాల అంశంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఇందుకు తాను ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఐదు మున్సిపాలిటీల అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు చొప్పున నిధులు సిద్ధంగా ఉన్నాయని.. అతి త్వరలో ఇందుకు సంబంధించిన పనులకు శంకుస్థాపనలు చేద్దామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికిని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంపై పటాన్చెరు ప్రజలు ఎల్లప్పుడూ తమ నమ్మకాన్ని కొనసాగిస్తున్నారని.. ఇందులో భాగంగా ఐదు మున్సిపాలిటీలలోనూ. బిఆర్ఎస్ పార్టీని నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించారని అన్నారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలతో పాటు కార్పొరేషన్ ఎన్నికల్లోను క్లీన్ స్వీప్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఇదే క్రమంలో కెసిఆర్ జన్మదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు వారి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి బృందం ఎర్రవల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో కెసిఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీయేనని.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి పాల్గొన్నారు.

## ప్రజాహిత పాలనకు నిదర్శనం కేసీఆర్ సంక్షేమ పథకాలు

**- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన జననేత కేసీఆర్**

**- బీఆర్ఎస్ పార్టీ జిల్లా నేత : అనుముల భాస్కర్**

**- నీలోజిపల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**





**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును చాటారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనుముల భాస్కర్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రాత్మకం. ఆయన నాయకత్వంలో రైతు బంధు, రైతుభీమా, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు. ఆ పథకాల ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందాయి. ఆయన ఆశయాల సాధన కోసం మేమంతా కట్టుబడి పనిచేస్తాం," అని పేర్కొని,గతేడాది కేసీఆర్ ను స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీస్సులు అందుకున్న అనుభవాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య,గ్రామ ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్,చెంచు సంపత్,తదితర స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి

**- మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి**

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి డిఎస్ బీవీ స్వామికి కృతజ్ఞతలు తెలిపిన పిజిటి లు**



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** విద్యార్దుల సంక్షేమంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. రాష్ట్రంలోని అంబేద్కర్ గురుకులాల్లో పనిచేస్తున్న 250 మంది టీజీటీ లకు పిజిటి లుగా ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించింది. ఈ సంధర్భంగా ప్రమోషన్లు పొందిన ఉఫాధ్యాయులు మంగళవారం నాడు విశాఖలో మంత్రి డిఎస్ బీవీ స్వామిని కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్బంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రాష్ట్రంలోని అన్ని అంబేద్కర్ గురుకులాల్లో విద్యార్థులు ఐఐటీ, నీట్ లో సీట్లు సాధించేలా వారిని తీర్చిదిద్దాలి. అమ్మ నాన్నల ప్రేమకు దూరంగా ఉంటూ హాస్టళ్లలో ఉండి చదుకుంటున్న విద్యార్దులను ఉఫాధ్యాయులు సొంత పిల్లల్లా చూసుకోవాలని మంత్రి చెప్పారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా ఉపాధ్యాయులు పేద పిల్లల్ని ప్రయోజకులుగా తీర్చిద్దాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## అన్ని దానాల కంటే అన్న ప్రసాదం గొప్ప: గంధం జోష్ణ

**- అనంత శక్తి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం**

**- అనంత శక్తి సమితి వారి అన్నప్రసాదానికి అపూర్వ స్పందన**



**ఉప్పల్(ప్రశ్న న్యూస్)** అన్నదానం చేయడం వల్ల వేలాది యజ్ఞాలు చేయడం కంటే ఎక్కువ పుణ్యఫలితం కలుగుతుందని ఇది గత కర్మలను తొలగించి, దైవానుగ్రహాన్ని ఆకర్షిస్తుందని అనంత శక్తి సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ తెలియజేశారు. ఈ మేరకు రామంతపూర్ డివిజన్ ఆర్టిసి కాలనీలో అనంత శక్తి సేవ సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమానికి రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత శక్తి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్ని దానాల్లో కంటే అన్నప్రసాదం చాలా గొప్పదని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఎంతో మందికి మనం సేవ చేసిన వాళ్లమవుతామని సమాజంలో డబ్బులు ఉన్నా కూడా పదిమందికి అన్నం పెట్టాలంటే ఎంతో అదృష్టం ఉండాలని అలాంటివారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే వారికి సహాయ సహకారాలు అందించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువత ను ప్రోత్సహించిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ సందర్భంగా అనంత శక్తి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ అన్నదానం అనేది అన్ని దానాల్లోకెల్లా మొదటిదన్నారు ఇది మహాదానంగా పరిగణించబడుతుందని తెలిపారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అన్నాద్ భవన్తి భూతాని అని చెప్పినట్లుగా, ఆహారం సమస్త సృష్టిని పోషిస్తుందని గుర్తుచేశారు. ప్రతీ అమావాస్యకు అనంత శక్తి సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన ప్రసాద కార్యక్రమానికి అపూర్వస్పందన వస్తుందని తెలియజేస్తూనే, ప్రజలు భారీ సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనంత శక్తి సమితి అధ్యక్షులు కొంద్రాన్ పల్లి గిరిబాబు, కమిటీ సభ్యులు డాన్ బిక్షపతి, వరకవి నాగరాజు, ప్రకాష్, రవి శంకర్ గౌడ్, సుందర్ కల్లూరి, రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూరం శంకర్, దయాకర్ రెడ్డి,చాంద్ పాషా, మనీష్ పాల్గొన్నారు.

## ఒంగోలు చీరాల హైవేపై చేకూరపాడు వద్ద రోడ్డు ప్రమాదం

**- ఒకరు మృతి. ఒకరి పరిస్థితి విషమం...**



నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు, చేకూరపాడు గ్రామాలకు చెందిన పచ్చాకు కూలీల ముఠా చేకూరపాడు వద్ద పొలంలో పచ్చాకు ట్రాక్టరుకి నింపుకుని హైవే పైకి వస్తుండగా ఒక్కసారిగా ట్రాక్టర్ అదుపు తప్పి తిరగబడడంతో ట్రాక్టరుపై కూర్చున్న కూలీలు కిందపడగా వాళ్లపైన పచ్చాకు పడడం జరిగింది. వీరిలో అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో గాయపడినవారు మద్దిరాలపాడు, చేకూరపాడు గ్రామాలకు చెందిన వారిగా గుర్తింపు. 108లో ఒంగోలు రిమ్స్ కి తరలింపు. ఒంగోలు తాలూకా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరిలో ఎమేలమ్మ అనే కూలీ మృతి. మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# సంపాదకీయం

## ఏఐతో భవిష్యత్తు..

నలభై ఆరేళ్ల క్రితం అంటే 1980లో దేశంలో కంప్యూటరీకరణను విస్తరింప చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా ఆందోళనలు తలెత్తాయి. 1984 సంవత్సరాన్ని 'యాంటీ కంప్యూటరైజేషన్ సంవత్సరం'గా పరిగణించారు. దీంతో తమ ఉద్యోగాలు పోతాయని, ఆర్థికంగా దెబ్బతింటాయని, దేశంలో తీవ్ర పరిస్థితులు తలెత్తుతాయని కార్మికులు నిరసన ప్రదర్శనలు సాగించారు. అయితే రానురాను డిజిటల్ టెక్నాలజీని అమలు లోకి విస్తారంగా తీసుకు రావడంతో సమాజంలోని అన్ని వర్గాల్లో, దేశం మొత్తం మీద ఆలోచనల్లో మార్పు రావడం ప్రారంభమైంది. కంప్యూటర్లు, ఆధునిక సాంకేతికత భారీగా ఉద్యోగాలు కల్పిస్తాయని, జీవితంలో అనేక విధాలుగా ఉపయోగపడతాయని నమ్మకం పెరిగింది. ఎఐ (కృత్రిమ మేధ) ఆధునిక ప్రపంచంలో కీలకమైన కేంద్రంగా వర్ధిల్లుతోంది. ఇప్పుడు ఎక్కడ విన్నా ఎఐ గురించే చర్చ వినిపిస్తోంది. మానవ చరిత్రలో ఇప్పటివరకు ఎన్నో పెద్దమార్పులు వచ్చాయి. కానీ ఇప్పుడు ఎఐ అన్నది అత్యంత శక్తివంతమైన, అతి గొప్ప ఆవిష్కరణల్లో ఒకటిగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ సాంకేతిక నాయకత్వంలో భారత్ అగ్రస్థానం సాధించాలన్న లక్ష్యంతో ఢిల్లీలోని భారత్ మండపంలో 'ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్' ప్రారంభం కావడం చెప్పుకోదగిన ఘట్టం. ఎఐ యుగం నియమాలు, ప్రమాణాలు, అవకాశాలను రూపొందించడంలో మనదేశం కీలకంగా ఉండాలనే ప్రధాన లక్ష్యంతో ఏర్పాటైన ఈ సదస్సు గురించి ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తివంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందని వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే దేశంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పరిపాలన, వంటి అనేక రంగాల్లో ఎఐ కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు 22 రంగాల్లోని 17 రంగాల కంపెనీలు తమను తాము ఎఐ సాంతికత దిశగా మార్చుకోవలసిన ఒత్తిడి ఎక్కువగా ఉంది. ఎఐతో ఎక్కువ అనుబంధం ఉన్న ఐటి వంటి రంగాల్లో పెద్ద మార్పులు వస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ ఎఐ సిఇఒ ముస్తఫా సులేమాన్ వచ్చే 18 నెలల్లో కంప్యూటర్ ఉద్యోగాలన్నీ ఎఐతో భర్తీ అవుతాయని అంచనా వేశారు. ఎఐ వల్ల 2035 నాటికి ప్రపంచ జిడిపి (స్థూల దేశీయోత్పత్తి) లో 15 శాతం పాయింట్లు పెరగవచ్చని ఏడాది క్రితం ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ అనే సంస్థ అంచనా వేసింది. అంటే ప్రతి సంవత్సరం సుమారు 1 శాతం అదనపు అభివృద్ధి తథ్యమన్న అంచనాలు వెలువడ్డాయి. ఈ సదస్సు ఒక బలీయమైన జాతీయ ఎఐ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి మాత్రమే ప్రయత్నించకుండా ప్రపంచ దక్షిణార్థ దేశాలను కూడా ఇందులో భాగస్వాములను చేయాలన్న తపన కనిపిస్తోంది. ఆయా దేశాలు కృత్రిమ మేధపై తమ ప్రణాళికలను ఈ వేదికపై వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఎఐ ప్రణాళికలకు సంబంధించి భారత్ ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. ఈ సాంకేతికతకు కావలసిన కనీస సెమీ కండక్టర్లు లేదా కంప్యూటర్ చిప్‌లు తయారు చేసే సామర్థం ఇంకా భారత్‌కు అలవడ లేదు. ప్రస్తుతం దేశంలో ఎఐ సంపూర్ణ సామర్థంతో ఏ కంపెనీ లేదు. అలాగే మెగా డేటా సెంటర్లు లేవు. పాత్రధారులు, నాటకం స్క్రిప్టు, కనీసం వేదిక లేకుండా ఏదైనా నాటకం ఎలా ప్రదర్శించలేరో అలాగే క్షేత్రస్థాయిలో కనీస మౌలిక అవసరాలులేకుండా ఎఐ సాంకేతికతను సాధించడం కష్టతరమే. అయినప్పటికీ ఎఐకి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ గత కొన్నేళ్లుగా ఏర్పడి చిగుళ్లు మొలకెత్తడం ప్రారంభమైంది. రెండేళ్లుగా సెమీకండక్టర్ల తయారీ అత్యంత నాటకీయంగా ఆవిర్భావమైంది. ఈ ఏడాది జనవరి నాటికి దేశం లోని ఆరు రాష్ట్రాల్లో 10 సెమీ కండక్టర్ తయారీ ప్రాజెక్టులు వచ్చాయని, వీటిలో కొన్ని ఆన్‌లైన్‌లో ఉన్నాయని ప్రభుత్వం అంచనాగా చెబుతోంది.

ఇక రెండో అంశం.. దేశంలో మెగా డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహించడం గత ఏడాది గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, డిజిటల్ కనెక్షన్, తదితర ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థలు 2030 వరకు ఎఐ, క్లౌడ్ మౌలిక సదుపాయాల్లో దాదాపు 68 బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాయి. ఈ మేరకు చిప్ డిజైన్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ పర్యావరణం నెలకొల్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే చెప్పవచ్చు. ఈ సమయంలో ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లభిస్తేనే ఊపందుకుంటుంది. ఆయా ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థల అధినేతలు భారతదేశ సామర్థం గురించి ఆశావహులుగా ఉన్నారు. జెన్‌సెన్ హుయాంగ్, గూగుల్ సిఇఒ సుందర్‌పిచాయ్, తదితరులు భావితరానికి ఎఐ సాంకేతిక కేంద్రంగా భారత్ వర్ధిల్లుతుందని, ఎఐని భారత్ ముందుకు తీసుకెళు తుందని అభిప్రాయాలతో దృఢమైన విశ్వాసం వెలిబుచ్చడం గమనార్హం. భారత్‌లో మానవ వనరులకు లోటు లేదని, ఎఐ అమలు స్థాయి మరింత ముందుకు వెళ్తుందని చెబుతున్నారు. ఇప్పటికే ఎఐ ఫ్రంట్రన్నర్ చాట్ జిపిటిలో ప్రపంచం మొత్తం మీద రెండో భారీ మార్కెట్‌గా భారత్ ఉంటోందని ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సామ్ అల్ట్‌మాన్ అంగీకరించారు.

ఎఐ నమ్మదగిన ముఖ్యమైన మార్కెట్‌గా అభివర్ణించారు. ఇవన్నీ ఎఐ సంస్థలకు భారత్ ఆకర్షణీయ కేంద్రంగా మారుస్తున్నాయి. ఏఐ వల్ల పలు ఉద్యోగాలకు పోతాయని ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రముఖ బిలియనీర్, పారిశ్రామిక వేత్త వినోద్ ఖోస్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐ టూల్స్ రాబోయే ఐదేళ్లలో ఐటీ సేవలు, బీపీఓ ఉద్యోగాలు దాదాపు కనమరుగవుతాయని అంచనా వేశారు. రానున్న 15 ఏళ్లలో నైపుణ్య ఆధారిత వృత్తులు తుడిచిపెట్టుకుపోతాయని హెచ్చరించారు.

అయితే విద్య, వైద్య సంరక్షణ అందరికీ అందుబాటులో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 నేపథ్యంలో హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వినోద్ ఖోస్లా మాట్లాడారు.బిపిఓ లేదా బిజినెస్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ అనేది కంపెనీలు థర్డ్-పార్టీ సర్వీస్ ప్రొవైడర్లకు అవుట్‌సోర్స్ చేసే లార్జ్ సెగ్మెంట్ వర్క్‌ను సూచిస్తుంది. ఏఐ వల్ల ఇది తీవ్రంగా ప్రభావితమవుతుందని తెలిపారు. ఇండియాలోనే ఐటీ సర్వీసెస్‌పై కూడా ఇదే తరహా ప్రభావ ఉంటుందని అంచనా వేశారు. ఏఐ సిస్టమ్స్ ఆర్థికంగా విలువైన పనులలో మానవులను అధిగమించగల స్థితికి వేగంగా చేరుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఏఐ అనేది డిజిటల్ అసిస్టెంట్స్ నుండి అటానమస్ ఏఐ వర్కర్స్ దిశగా మారుతుందని, అకౌంటింగ్, లా, మెడిసిన్, చిప్ డిజైన్ వంటి రంగాలు మరో దశాబ్దకాలంలో ఏఐ వల్ల ప్రభావితం కావచ్చని తెలిపారు.ఈ తరుణంలో ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ ఢిల్లీలో ప్రారంభం కావడం శుభోదయమే. ఇది విజయవంతమైతే ఈ శిఖరాగ్ర సమావేశం భారతీయ సంకల్పానికి కేవలం ఒక వేడుకలా మాత్రమే కాకుండా, ప్రపంచానికే కీలకమైన మలుపుగా మారుతుందన్న ఆశ కలుగుతోంది.

## పలాస అభివృద్ధికి "శక్తిత్రయం": కేంద్ర మంత్రి రామ్మోహన్, ఎమ్మెల్యే శిరీష, సమన్వయకర్త వెంకన్న చౌదరిల సమష్టి కృషితో కొత్త శకం





పలాస(ప్రశ్న న్యూస్)పలాస-కాశీబుగ్గ నియోజకవర్గ భవిష్యత్తును బంగారు బాట పట్టించేందుకు ముగ్గురు నాయకులు "శక్తిత్రయం"గా ముందుకు సాగుతున్నారు. కేంద్ర మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు అందిస్తున్న అండ, ఎమ్మెల్యేగా గౌతు శిరీష చేస్తున్న అవిశ్రాంత పోరాటం, వారికి వారధిగా నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి అందిస్తున్న సహకారం.. ఈ త్రిముఖ వ్యూహంతో పలాస అభివృద్ధి నేడు పరుగులు పెడుతోంది.

### ఒకరి ఆశయం.మరొకరి ఆచరణ.అభివృద్ధికి చిరునామా

నియోజకవర్గ ప్రజలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్నది ఎమ్మెల్యే గౌతు శిరీష ఆశయం. ఆ ఆశయ సాధన కోసం ఆమె చేసిన నిరంతర కృషి ఫలితంగానే పలాసకు కేంద్రీయ విద్యాలయం మంజూరైంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు , జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి సూదికొండ వద్ద స్థలాన్ని పరిశీలించారు. ఈ కీలక కార్యక్రమంలో, ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రతినిధిగా, నియోజకవర్గ సమన్వయకర్తగా యార్లగడ్డ వెంకన్న చౌదరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆశయాలను క్షేత్రస్థాయిలో ముందుకు నడిపిస్తూ, ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రికి వివరించారు. ఎమ్మెల్యే అందుబాటులో లేని సమయాల్లో కూడా, నియోజకవర్గ బాధ్యతలను తన భుజాలపై వేసుకొని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వెంకన్న చౌదరి వ్యవహరిస్తున్న తీరు ఆయన చిత్తశుద్ధికి, బాధ్యతకు నిదర్శనంగా నిలుస్తోంది.

### 18 ఏళ్ల సమస్యకు ముగ్గురి కృషితో మోక్షం

పలాస ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబి) సమస్య పరిష్కారం ఈ ముగ్గురు నాయకుల సమష్టి విజయానికి ప్రబల నిదర్శనం.

**ఎమ్మెల్యే శిరీష పోరాటం:** ప్రజా సమస్యను గుర్తించి, దాని తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారం కోసం నిరంతరం గళం విప్పారు.

**వెంకన్న చౌదరి సమన్వయం:** ఎమ్మెల్యే పోరాటానికి క్షేత్రస్థాయిలో మద్దతుగా నిలుస్తూ, స్థానిక నాయకులను, అధికారులను సమన్వయపరుస్తూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

**కేంద్ర మంత్రి రామ్మోహన్ చొరవ:** వీరిద్దరి కృషికి కేంద్రం నుంచి బలాన్ని చేకూర్చారు. తన పలుకుబడిని ఉపయోగించి, రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుండా ?46 కోట్ల నిధులను మంజూరు చేయించి, 18 ఏళ్ల కలకు కార్యరూపం ఇచ్చారు.

భార్యాభర్తలైన శిరీష, వెంకన్న చౌదరిలు నియోజకవర్గాన్ని తమ కుటుంబంలా భావించి అహర్నిశలు శ్రమిస్తుంటే, వారికి పెద్దన్నలా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అండగా నిలవడం పట్ల పలాస-కాశీబుగ్గ ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ త్రయం నాయకత్వంలో తమ ప్రాంతం అభివృద్ధికి కొత్త చిరునామాగా మారుతుందని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోటముఖ్య నాయకులతోపాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కుటుంబ సమగ్ర సమాచార సర్వే

# త్వరగా పూర్తి చేయండి

### పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి.

### కమిషనర్ ఎన్. మౌర్య



తిరుపతి (ప్రశ్న న్యూస్) ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేని త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో కుటుంబ సమగ్ర సమాచార సర్వే, పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., బిపిఎస్ దరఖాస్తుల పరిష్కారం, నక్ష(రీసర్వే), పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా స్వర్ణ వార్డు కార్యదర్శులతో మంగళవారం కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి కుటుంబంలోని వారి యొక్క ఆర్థిక, సామాజిక, విద్య తదితర స్థితిగతులను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. నక్ష (రీసర్వే) పనులను గడువు లోపు పూర్తి చేసేలా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో ఆస్తి పన్ను, నీటి పన్ను తదితర పన్నులను త్వరగా వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. బి.పిఎస్, ఎల్.ఆర్.ఎస్., దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. ఈ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వర్ణ వార్డు కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కాలువల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించి, పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. కుటుంబ సమగ్ర సమాచార సర్వేకి వచ్చే మా స్వర్ణ వార్డు కార్యదర్శులకు సమాచారం అందించి సహకరించాలని, పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు,ఏసీపి లు, తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ పట్టణంలో దుకాణాలు, డివైడర్ల తొలగింపులు

**నల్గొండ** నల్గొండ ను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లా కేంద్రానికి గుండెకాయలా ఉన్న ప్రకాశం బజార్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఉదయం 4 గంటల నుండే ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని లతీఫ్ సాబ్ గుట్ట, ప్రకాశం బజార్ తదితర ప్రాంతాలను సందర్శించారు.ప్రకాశం బజార్లో ఫుట్ పాత్ పై చిరు వ్యాపారులు , పూలు ,పండ్లు వ్యాపారాలు చేసుకునేవారు డివైడర్ మధ్యలో వాటిని ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రమాదాలు సంభవిస్తున్నాయని చాలా రోజుల నుండి ప్రజలు తన దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే డివైడర్లను తొలగించి అక్కడ వ్యాపారాలు నిర్వహించుకునే సుమారు 60 నుండి 70 మంది పూలు, పండ్లు, ఇతర చిరు వ్యాపారుల దుకాణాలన్నింటిని జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయ స్థలంలోకి తరలించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అక్కడ వ్యాపారాలు నిర్వహించుకునెందుకు అనువైన స్థలం ఉందని, అంతేకాక పార్కింగ్ కి ఇబ్బంది లేదని, ప్రస్తుతం ప్రకాశం బజార్లో 60 నుండి 70 మంది చిరు వ్యాపారులు ఫుట్పాత్ పై వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని, అలాంటి వారందరిని గుర్తించి వారికి పాత కలెక్టర్ కార్యాలయ స్థలంలో వారి షాపు పరిమాణాలను బట్టి 50, 70, 100 గజాల స్థలాలను కేటాయిస్తామని మంత్రి తెలిపారు. పాత కలెక్టర్ కార్యాలయం స్థలంలో ప్రస్తుతం ఉన్న డీసీఎం పార్కింగ్ ను దేవరకొండ రోడ్ లోని హౌసింగ్ బోర్డ్ స్థలంలోకి తక్షణమే మార్చాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రకాశం బజార్ లోని డివైడర్లను జెసిబి లో సహాయంతో అప్పటికప్పుడే తొలగించే చర్యలను చేపట్టారు. సాయంత్రంలోగా డివైడర్ తొలగింపును పూర్తి చేయాలని, అదేవిధంగా పాత కలెక్టరేట్ స్థలంలో సీసీ వేయించి మార్కింగ్, లైనింగ్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రకాశం బజార్లో భూగర్భ ఎలక్ట్రిసిటీ తో పాటు, సిసి రోడ్డు కొత్తగా వేయిస్తామని, ఇకపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రద్దీ లేకుండా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి స్థానిక చిరు వ్యాపారుల తో మాట్లాడారు. వ్యాపారాలు నిర్వహించుకునే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని, ముఖ్యంగా పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగనివ్వమని, అందరికీ షాపులను కేటాయించి ఉపాధి కల్పిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా గులాం ఖాదర్ పండ్ల వ్యాపారి నుండి మంత్రి అప్పటికప్పుడే 30 వేల రూపాయలు చెల్లించి పండ్లను కొనుగోలు చేసి అందరికీ పంపిణీ చేశారు. ప్రకాశం బజార్లో సుమారు రోజు 10,000 మంది వ్యాపారం నిమిత్తం సందర్శిస్తుంటారని, గతంలో చిన్న వ్యాపారాలు, షాపులు ఉండేవని, ఎలాంటి రద్దీ ఉండేది కాదని జనాభా పెరగడం, వ్యాపారాలు పెరగడం వల్ల ప్రస్తుతం విపరీతమైన రద్దీ ఏర్పడి ట్రాఫిక్ తో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని డివైడర్ తొలగింపు, పూలు, పండ్ల వ్యాపారాలు, చిరు వ్యాపారులను పాత కలెక్టరేట్ కార్యాలయం స్థలంలోకి తరలించాలని చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు.



పేదవారికి ఎప్పుడు తాను సహాయం చేస్తానని, పేదల పక్షాన ఉంటానని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, ట్రాన్స్కో, మున్సిపల్, తదితర అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## కరీంనగర్ పట్టణాభివృద్ధే లక్ష్యంగా

# ప్రజల విశ్వాసానికి కట్టుబడి పని చేస్తా

**- 21వ డివిజన్ కార్పోరేటర్ : వారాల నర్సింగం**




**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 21వ డివిజన్ కార్పోరేటర్ గా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వారాల నర్సింగం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ 21వ డివిజన్ ప్రజలు తనకు ఇచ్చిన అత్యధిక మెజార్టీ విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నానన్నారు. నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,కరీంనగర్ నగర పాలక సంస్థ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.తాగునీరు,పారిశుధ్యం,రోడ్లు,వీధి దీపాలు వంటి మౌళిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కార్పోరేటర్ గా పనిచేస్తానని హామీ ఇచ్చారు. పాలకవర్గంతో కలిసి పారదర్శకంగా, ప్రజాహితానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు.కరీంనగర్ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# నేతాజీ ఆలోచనలు యువతకు మార్గదర్శకం

**- తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు : అతికం రాజశేఖర్ గౌడ్**

**- నేతాజీపై వ్యాసరచన పోటీలు - విజేతలకు బహుమతులు ప్రధానం**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, కోరెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు "భారత స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర" అంశంపై వ్యాస రచన పోటీలను మంగళవారం నిర్వహించారు. పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ నేతాజీ స్వాతంత్ర సమరంలో చూపిన ధైర్యం,నాయకత్వం దేశానికి దిశానిర్దేశం చేసిందన్నారు. ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు తమ లక్ష్యాల సాధనలో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నేతాజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్, వాలంటీర్లు ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఊశయ్య



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఉశయ్య మంగళవారం నాడు శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఊశయ్య మాట్లాడుతూ శ్రీ ఏడుపాయల వనదురు భావాన్ని మెదక్ జిల్లాలోని ఎంతో పేరు ప్రఖ్యతలు గాచిన అమ్మవారు ఈ అమ్మవారి దర్శించుకోవడానికి ఇతర జిల్లాల నుంచి మరియు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యల వచ్చి వారి మొక్కులను చెల్లించుకుంటారు ఏడుపాయల వన దుర్గ భవాని మెదక్ జిల్లాలో వెలిసినందుకు ఎంతో గర్వపడుతున్నామని కిష్టాపురం గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఉశయ్య తెలిపారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ రాహుల్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , తాసిల్దార్ శ్రీనివాస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో గులాబీ జోష్....

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- కేసీఆర్ ఆశయాల సాధనకు కట్టుబడి ఉంటాం**

**- బీఆర్ఎస్ పార్టీ వేములవాడ పట్టణ నాయకులు**




వేములవాడ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్టీ శ్రేణులు భీమేశ్వర ఆలయంలో కోడెమొక్కు చెల్లించి, కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తెలంగాణ చౌక్‌లో పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా "జై కేసీఆర్, జై జై కేసీఆర్, లాంగ్ లివ్ కేసీఆర్" అంటూ నినాదాలతో తెలంగాణ చౌక్‌ను గులాబీ సంబరాలతో మార్మోగించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన దూరదృష్టి నాయకుడని కొనియాడారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, పలు సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ ప్రజలకు సేవ చేస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అలాగే పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేసీఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల విజయానికి తోడుగా.... మేలుకో నవతరం సంస్థ"

**- పడవ తరగతి విద్యార్థులకు "పరీక్ష కిట్''లు పంపిణీ**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** మేలుకో నవతరం సంస్థ ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్‌లు పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బిరుదుల ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనువాడ శంకర్ ఆధ్వర్యంలో 49 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి రాజా గౌడ్, ఉపాధ్యాయులు, చీర్లవంచ గ్రామ సర్పంచ్ కొలుగూరి కిరణ్మయి - మధు, ఆర్ అండ్ ఆర్ కాలనీ అధ్యక్షుడు అవధూత మహేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిరుదుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో సమయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

# సమాజాన్ని జాగ్రత్తపరిచేవి కలలు

**- కవులకు కళాకారులకు మెట్టినిల్లు**

**- మెదక్ జిల్లా తెలంగాణ సంస్కృతిక సారధి ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు భక్తులను అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు**

**- డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఏడుపాయల వన దుర్గ అమ్మ వారిజాతర వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజులు పాటు ఆహూతులను అలరించాయి.జాతర ఉత్సవాలు ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగాయి. జాతర సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.స్థానిక కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద గీతాలు, కొలాటం వంటి సంప్రదాయ కళారూపాలు ప్రేక్షకుల మదిని ఆకట్టుకున్నాయి.ప్రత్యేకంగా యువతుల బృందం ప్రదర్శించిన సంప్రదాయ నృత్యం అందరినీ ఆకర్షించింది. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ప్రశంసలు అందుకున్నాయి.జాతర ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడుతూ ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. నిర్వాహకులు కళాకారులకు సన్మానాలు నిర్వహించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ. నేటి సమాజాన్ని జాగ్రత్తపరిచేవి కలలని కౌవులు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా అని ఇలాంటి కార్యక్రమాలు భక్తి, సంస్కృతిని పరిరక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు.మంచి నైపుణ్యం గల ,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని, వారు చేసే సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు.జాతర ఉత్సవాలు భక్తి, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయని తెలిపారు. జిల్లా పాలనయంత్రణంగా తరఫున భద్రతా చర్యలు, తాగునీటి సదుపాయం, పారిశుధ్య ఏర్పాట్లు సమర్థంగా చేపట్టినట్లు భక్తులనుండిప్రశంసలుఅందుకుంటున్నాయన్నారుఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ శర్మ, సూర్య శ్రీనివాస్ కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హరితహారం స్ఫూర్తితో బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- హరితహారం పథకంతోనే రాష్ట్రం పచ్చదనంతో కళకళలాడుతుంది**

**- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు : కత్తెరపాక ఉమా కొండయ్య**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్( కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు) జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్యతో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఉమా కొండయ్య, పలువురు నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన హరితహారం పథకం రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపిందని, పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామం దిశగా

# మల్కాపూర్ సర్పంచ్ చర్యలు

**- గ్రామాభివృద్ధే లక్ష్యం - ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి**

**- మల్కాపూర్ సర్పంచ్ : మడ్లపల్లి తులసి--గంగయ్య**






**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, మల్కాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ మడ్లపల్లి తులసి--గంగయ్య గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కంకణబద్ధులై పలు మౌళిక సదుపాయాల పనులను ముమ్మరం చేశారు.గ్రామంలో రోడ్ల వెడల్పు పనులు చేపట్టడంతో పాటు రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను నరికివేయడం,డ్రైనేజీలను శుభ్రం చేయించడం,దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించడం, స్ట్రీట్‌లైట్లు ఏర్పాటు చేయడం, తాగునీటి సదుపాయం మెరుగుపరచడం వంటి చర్యలు తీసుకుంటున్నారు. దీంతో గ్రామస్తులకు సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి.ఈ సందర్భంగా సర్పంచ్ మడ్లపల్లి తులసి మాట్లాడుతూ, "గ్రామ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడం మా బాధ్యత. చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మార్గదర్శకత్వంలో మల్కాపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల సహకారం తప్పనిసరి. ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని అన్నారు.పలువురు గ్రామస్తులు సర్పంచ్ కృషిని ప్రశంసిస్తూ, "గ్రామంలో ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న పనులు ఇప్పుడు వేగంగా పూర్తవుతున్నాయి. రోడ్లు, లైట్లు,డ్రైనేజీల పరిశుభ్రత,తాగునీటి సదుపాయాలు మెరుగుపడటంతో మాకు ఎంతో ఉపశమనం కలిగింది. సర్పంచ్ గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు" అని కొనియాడారు.గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులతో మల్కాపూర్ ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మాందాపూర్ గ్రామాన్ని సందర్శించిన ట్రైనింగ్ ఐఏఎస్ అధికారులు




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలం పరిధిలోని వై మాదాపూర్ గ్రామాన్ని మంగళవారం నాడు ట్రైనింగ్ ఐఏఎస్ అధికారులు గ్రామాన్ని సందర్శించి మౌలిక వసతులు గురించి గ్రామ సర్పంచి విమలమ్మను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మందాపూర్ పాలకవర్గం సభ్యులు ట్రైనింగ్ ఐఏఎస్ అధికారులను శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందాపూర్ గ్రామంలో సిసి రోడ్లు గాని, డ్రైనేజీ గాని నీటి సమస్య గురించి ఆరా తీశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విమలమ్మ, ఉప సర్పంచ్ కొల్చారం మండల అధికారులు పంచాయతీ సెక్రెటరీ వార్డు మెంబర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాజకీయాల్లో అంతర్గత యుద్ధం

## కాంగ్రెస్ భవిష్యత్తు ఎటు..?

- ఎమ్మెల్యే మంత్రుల ఘాటు వ్యాఖ్యలు ఎవరికైనా..?

- స్వచ్ఛమైన పాలన మరిచి మాటల యుద్ధానికి ప్రాధాన్యతనా..? - మంత్రుల పని తీరుపై ప్రజల అసహనం

(ఆర్ కె -ప్రశ్న న్యూస్ బ్యూరో)







కాంగ్రెస్ పార్టీ రాజకీయ వేదిక మరోసారి ఉద్రిక్తంగా మారుతోంది. ఎమ్మెల్యేలు మంత్రులు నూటికి వచ్చిన నూటి పోటీ మాటలతో పరోక్షంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేయడం పై పార్టీ వర్గాలలో ఆందోళన వ్యక్తం అవుతుంది. అధికారంలోకి వచ్చిన తరువాత కూడా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు, నాయకుల మధ్య మాటల యుద్ధాలు, ఎమ్మెల్యేలు, మంత్రుల పరస్పర సవాళ్లు రాజకీయ వాతావరణాన్ని కుదిపేస్తున్నాయి.

### వేలిముద్ర గాళ్లు సీఎంలు అవుతున్నారు: మంత్రి కొండా సురేఖ

వివాదాలకు నాందిగా మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీశాయి."రాజకీయాల్లో వేలిముద్ర గాళ్లు సీఎంలు అవుతున్నారు. కష్టపడి చదివిన ఐఏఎస్, ఐపీఎస్‌లు కూడా వారి మాట వినాల్సిందే" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా, సామాజికంగా పెద్ద దుమారం రేపుతున్నాయి.ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న భావం ఏమిటి.?ఇది ప్రజాస్వామ్యంపై విమర్శా.? లేక రాజకీయ వ్యవస్థపై అసహనమా.? ఏ మంత్రిని టార్గెట్ చేసి ఈ వాక్యాలు చేశారు.?లేదా పార్టీ అంతర్గత అసంతృప్తికి ప్రతిఫలమా.? అన్నది ఇప్పుడు చర్చగా మారింది.

ఈ మాటలు ప్రతిపక్ష పార్టీలకు ఆయుధం అయ్యాయి. ముఖ్యంగా అధికార నాయకత్వంపై అసహనం ఉన్న వర్గాలు దీనిని తమ వాదనలకు బలంగా వినియోగిస్తున్నాయి. అయితే గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండా సురేఖ మధ్య అంతర్గత యుద్ధం నడిచింది పైకి కలిసిపోయినట్లు ఉన్న ఒక్కొక్కసారి ఇలా మాటలతో ఒకరిని ఒకరు టార్గెట్ చేసుకోవడం కాంగ్రెస్ పార్టీలో సర్వసాధారణంగా మారింది.

### నాకు మంత్రి పదవి ఇస్తారా లేక నేను ముఖ్యమంత్రి కావాలా

ఇక మరోవైపు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన సవాల్ మాటలు కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ఉష్ణోగ్రతను మరింత పెంచినాయి. "నాకు మంత్రి పదవి ఇస్తారా లేక నేను ముఖ్య మంత్రి పదవి తీసుకోవాలా" అంటూ ఆయన నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు సవాల్ విసిరినట్టు భావిస్తున్నారు. అయితే రాజగోపాల్ రెడ్డి వాక్యాలను కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్లు సీరియస్గా తీసుకొని ఛాన్స్ దొరికినప్పుడల్లా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేయడం ప్రారంభించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని ఆయన ఒంటెద్దు పోకడలకు పోతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడప దడప్ప ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి మాటలు కేవలం రాజకీయ మాటల యుద్ధమా.?లేక సీఎం పదవిపై అంతర్గత పోటీకి సంకేతమా.?కాంగ్రెస్‌లో ఉన్న శక్తి సమీకరణాలు, ప్రాంతీయ నేతల ప్రభావం, కుల-వర్గ సమీకరణాలు అన్ని కలిసి చూస్తే ఇది సాధారణ వ్యాఖ్యలా కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### కాంగ్రెస్‌లో అంతర్గత అసంతృప్తి..

అధికారంలోకి వచ్చిన వెంటనే సాధారణంగా పార్టీలు ఒకటిగా కనిపిస్తాయి. కానీ ఇక్కడ పరిస్థితి భిన్నంగా ఉంది.కొంతమంది ఎమ్మెల్యేలు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కొందరు మంత్రులు కూడా ముఖ్యమంత్రి నిర్ణయాలపై అసహనం వ్యక్తం చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.ఎమ్మెల్యేల, మంత్రుల స్థాయిలో వర్గపోరుఈ పరిస్థితి కొనసాగితే ఏమవుతుంది.?

### భవిష్యత్తులో కాంగ్రెస్ పరిస్థితి.?

నాయకత్వ బలం నిలబెట్టుకొని రేవంత్ రెడ్డి కఠిన నిర్ణయాలు తీసుకుని, అసంతృప్త వర్గాలను సమన్వయం చేస్తే పార్టీ బలపడే అవకాశం ఉంది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఫలిస్తే ప్రజాభిప్రాయం మళ్లీ వారి వైపే ఉండొచ్చు. లేక పార్టీలో అంతర్గత యుద్ధం ముదిరితే వర్గాలుగా చీలి వర్గపోరు పెరిగితే రెండు పరిస్థితులు రావచ్చు కీలక నేతలు పార్టీని వీడే అవకాశం ఉంది లేక ముఖ్యమంత్రిని మార్చండి అంటూ హై కమాండ్ పై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది.

### ప్రభుత్వ స్థిరత్వం అనుమానాలు

మంత్రుల మాటలు ప్రతిపక్షాలకు అవకాశమా.? లేక ముఖ్యమంత్రి పై వ్యతిరేకతనా.?కాంగ్రెస్ పార్టీ లోపల బలహీనతలు బయటపడితే ప్రతిపక్షాలు దాన్ని పెద్ద రాజకీయ ఆయుధంగా మార్చుకోవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఉపఎన్నికలు దీనికి పరీక్షగా మారవచ్చు. రేవంత్ నాయకత్వం అసంతృప్తిని ఎలా హ్యాండిల్ చేస్తుందని, మంత్రి స్థాయి నేతల వివాదాస్పద వ్యాఖ్యలపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయా.?సీఎం పై తిరుగుబాటు వాస్తవమా లేక కుట్ర రాజకీయలా.? మంత్రుల పనితీరుపై ప్రజల అసహనంఈ సంఘటనలు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఒక్కటే సరిపోదు.

పార్టీ ఏకత, నాయకత్వ సమన్వయం, అంతర్గత క్రమశిక్షణ, ఇవన్నీ కలిసే ప్రభుత్వ స్థిరత్వాన్ని నిర్ధారిస్తాయి. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు ఇప్పుడు ఒక మలుపు దశలో ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యతిరేక వర్గం ఈ అంతర్గత విభేదాలను అవకాశంగా మలుచుకుంటుందా.? లేక సంక్షోభంగా మారనిస్తుందా.?దానికి సమాధానం రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది.

# ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్

- కాంగ్రెస్, బీజేపీలపై హరీశ్ రావు ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం జెండాలు, అజెండాలు పక్కనపెట్టి దిగజారుడు రాజకీయాలు చేశారని విమర్శించారు. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీటీమ్ అంటూ కాంగ్రెస్, కాంగ్రెస్ కు బీఆర్ఎస్ బీటీమ్ అంటూ బీజేపీ గత 12 ఏళ్లుగా చేసిన ప్రచారమంతా తప్పుడు ప్రచారమేనని తేలిపోయిందని అన్నారు. ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్ అని తేలిపోయిందని చెప్పారు. "మార్పు అంటే బీజేపీతో కలవడమా? ఇదేనా మీరు తెస్తానన్న మార్పు?" అని సీఎం రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో కొట్టుకున్నట్టు నటిస్తూ గల్లీలో చేతులు కలుపుకుని వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. సిర్పూర్ కాగజ్ నగర్, మెట్ పల్లి, అమన్ గల్, అలియాబాద్, నర్సాపూర్ ఫలితాలే దీనికి సాక్ష్యమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న బలాన్ని చూసి భయపడే ఈ రెండు పార్టీలు సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి కుట్రలకు తెరలేపాయని, రాబోయే రోజుల్లో ప్రజలే వీళ్లకు బుద్ధి చెబుతారని హరీశ్ రావు గట్టిగా చెప్పుకొచ్చారు.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

- 11 మంది సైనికుల మృతి



**ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని బాజౌర్ జిల్లాలో భద్రతా సిబ్బంది లక్ష్యంగా జరిగిన ఆత్మాహుతి కారు బాంబు దాడిలో 11 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను పాక్ సైనిక మీడియా విభాగం ఐఎస్‌పీఆర్ మంగళవారం ధృవీకరించింది. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని బాజౌర్‌లో ఫిబ్రవరి 16న ఈ దాడి జరిగింది. పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో వచ్చిన ఆత్మాహుతి దళ సభ్యుడు, ఒకప్పటి మత పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన ఫ్రాంటియర్ కార్ప్స్ చెక్‌పోస్ట్‌ను ఢీకొట్టాడు. ఈ దాడిలో చెక్‌పోస్ట్ భవనం పూర్తిగా కుప్పకూలిపోయింది. శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికితీశారు. ఈ శక్తివంతమైన పేలుడు ధాటికి సమీపంలోని ఒక ఇంట్లో నివసిస్తున్న చిన్నారి కూడా మరణించగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.గత కొన్ని నెలలుగా పాకిస్థాన్‌లో ఉగ్రదాడులు, ఆత్మాహుతి దాడులు గణనీయంగా పెరిగాయి. సోమవారం కూడా బన్నూ జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్ సమీపంలో మోటార్‌సైకిల్‌కు అమర్చిన బాంబు పేలి ఇద్దరు పౌరులు (ఒక చిన్నారితో సహా) మరణించగా, 14 మంది గాయపడ్డారు. 025లో పాకిస్థాన్‌లో భద్రతా పరిస్థితులు తీవ్రంగా క్షీణించాయని తాజా నివేదికలు చెబుతున్నాయి. 2024తో పోలిస్తే గత ఏడాది దాడులు 34% పెరిగి 699కి చేరాయి. ఈ దాడుల్లో మొత్తం 1,034 మంది మరణించగా, 1,366 మంది గాయపడ్డారు. దేశంలో ఉగ్రవాద హింస వరుసగా ఐదో ఏడాది కూడా పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

# అడ్డగుట్టలో అక్రమ నిర్మాణాల జోరు


## మాజీ కార్పొరేటర్ పేరుతో దూసుకెళ్తున్న అక్రమాలు

## లంచాలతో అధికార యంత్రాంగం నిశ్శబ్దం

## నోటీసులు ఇవ్వరు.. చర్యలు తీసుకోరు, అంత లంచాలే

## సెక్షన్ ఆఫీసర్, ఏసిపి లు డ్యూటీ చేయడం మానేశారా..?

తార్నాక (ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసిలో అవినీతి అక్రమాలు తాండవం చేస్తున్నాయి. అధికారులకు లంచాలు ఇస్తే అక్రమాలకు సై అంటారు. వాళ్లు డ్యూటీని అమ్ముకుంటున్నారు అవినీతికి. మెట్టుగూడ సర్కిల్ పరిధిలోని అడ్డగుట్ట, లాలాగూడ, లాలాపేట డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు విపరీతంగా పెరుగుతున్నాయి. స్థానికంగా కొందరు నిర్మాణదారులు "మాజీ కార్పొరేటర్ పేరు"ను కవచంగా ఉపయోగించుకుంటూ బహిరంగంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారి పైననే అనుమతులు లేకుండా అంతస్తులు నిర్మించడం, పార్కింగ్ స్థలాలను వాణిజ్యంగా మార్చడం, నివాస ప్రాంతాల్లో వాణిజ్య భవనాలు నిర్మించడం వంటి మున్సిపల్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘనలు చేసి అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.



### సర్కిల్ మారిందనే పేరుతో మాయమాటలు

గతంలో సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఉన్న ప్రాంతం ఇప్పుడు మెట్టుగూడ, తార్నాక సర్కిల్‌లోకి మారిందనే పేరుతో టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్లు బాధ్యతలను ఒకరిపై ఒకరు నెట్టేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. "మా పరిధిలో కాదు" అంటూ ఫిర్యాదులను పట్టించుకోకుండా అధికారుల మధ్య గందరగోళం సృష్టిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బంది భారీగా లంచాలు తీసుకొని ఈ అక్రమ పరిపాలన అయోమయాన్ని అక్రమ నిర్మాణదారులు పూర్తిగా ఉపయోగించుకుంటున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. టౌన్ ప్లానింగ్ అధికారులు అంతా తప్పుడు సమాచారం ఇస్తూ స్థానికులను, రిపోర్టర్లను అయోమయానికి గురి చేస్తున్నారు. ఇక చైన్ మెన్ లు అయితే మెట్టుగూడ సర్కిల్ పరిధిలో డ్యూటీ చేయడం మానేశారని ఏమైనా వివరాలు అడుగితే టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ కనుసైగల్లో జరుగుతున్నాయని తమకేమీ సంబంధం లేదని చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నోటీసులు జారీ చేసి కార్యాలయంలో కాలక్షేపం చేస్తున్న చైన్ మెన్ లు అక్రమ నిర్మాణ పనులను ఎందుకు అడ్డుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చైన్ మెన్ లు అక్రమ నిర్మాణదారుల వద్ద లంచాలు తీసుకొని అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు.

### లంచాల ఆరోపణలు సంచలనం..

కొంతమంది నిర్మాణదారులు బహిరంగంగానే "అధికారులకు, కార్పొరేటర్లకు లంచాలు ఇచ్చాం అందుకే ఎవరూ చర్యలు తీసుకోలేరు" అంటూ చెప్పుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. మెట్టుగూడా, తార్నాక సర్కిల్ పరిధిలో ఈ వ్యాఖ్యలు నిజమైతే నగర పాలనపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు, ఫీల్డ్ సిబ్బంది పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి వెంటనే విజిలెన్స్ విచారణ చేసి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం

మున్సిపల్ శాఖలో ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసిన ఫలితం శూన్యమని అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్లు మౌనం వహించడం వెనక లంచాలే కారణం అన్న విమర్శలు ఉన్నాయి. అందుకోసమే ఇన్ని ఫిర్యాదులు చేసిన చర్యలు ఉండవని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి కఠిన చర్యలు కనిపించడం లేదని చెబుతున్నారు. నోటీసులు ఇచ్చినా నిబంధనలు అమలు చేయడం లేదని, కొన్ని చోట్ల అయితే నోటీసులే ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు



పూర్తయ్యాక మాత్రమే అధికారులు కదిలే పరిస్థితి ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు.

### రహదారిపై అక్రమ నిర్మాణంతో ట్రాఫిక్, డ్రైనేజీ కష్టాలు

అడ్డగుట్టలో నియంత్రణ లేకుండా పెరుగుతున్న భవనాలు భవిష్యత్తులో పెద్ద సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

పార్కింగ్ లేక రోడ్లపై వాహనాల రద్దీ

డ్రైనేజీ వ్యవస్థపై అదనపు భారం

అగ్నిప్రమాదాల సమయంలో రక్షణ లోపాలు

ఇలాంటి అంశాలు ప్రజల భద్రతకు ముప్పుగా మారే అవకాశముంది.

### ఉన్నతాధికారులు స్పందిస్తారా..? లంచాలు తీసుకుని మౌనంగా ఉంటారా..?

అడ్డగుట్టలోని అన్ని అనుమానాస్పద నిర్మాణాలపై సమగ్రంగా విజిలెన్స్ విచారణ చేయించాలని

బాధ్యులైన టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అక్రమంగా నిర్మించిన అంతస్తులను కూల్చివేసి

భవిష్యత్తులో ఇటువంటి ఉల్లంఘనలు జరగకుండా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి.

అడ్డగుట్టలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారం ఇప్పుడు డిప్యూటీ, జోనల్ పాలనకు పరీక్షగా మారింది. బాధ్యతారాహిత్యం ఆరోపణలపై ఉన్నతాధికారులు వెంటనే దర్యాప్తు చేపట్టి నిజానిజాలు బయటపెడతారా.? లేక ఇదీ మరొక అవినీతి భవనంగా మిగిలిపోతుందా.? అన్నది వేచి చూడాల్సిందే.

# శివుడి ప్రసాదంగా మాదకద్రవ్యాలు

- సజ్జనార్ సీరియస్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మహా శివరాత్రి పర్వదినాన శివుడికి మాదకద్రవ్యాలను నైవేద్యంగా పెడుతున్నట్లు చిత్రీకరించి, సోషల్ మీడియాలో రీల్ చేసిన ముగ్గురు యువకులను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని, నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించిన కొద్ది గంటల్లోనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, మహా శివరాత్రి రోజున కొందరు యువకులు శివుడి విగ్రహం ముందు గంజాయిని ఉంచి, దానిని 'ప్రసాదం' అంటూ ఓ వీడియో రీల్ రూపొందించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వేగంగా వ్యాప్తి చెందడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ ఘటనపై సీపీ సజ్జనార్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు. "లైక్స్ కోసం లోకాన్ని మరిచి, వ్యూస్ కోసం విలువలను వదిలేస్తారా? ఇది కటకటాల వెనుకకు చేర్చే తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలను ఏమాత్రం సహించం" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. సీపీ పోస్టుతో వెంటనే రంగంలోకి దిగిన చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫలక్‌నుమా జంగంమెట్‌కు చెందిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని తదుపరి విచారణ నిమిత్తం ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. క్షణికానందం కోసం యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, సోషల్ మీడియాను సృజనాత్మకతకు వేదికగా మార్చుకోవాలని సీపీ సజ్జనార్ సూచించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588